# తెలంగాణ ముచ్చట్లు

TELANGANA MUCHATLU

అనునిత్యం ప్రజల పక్షం

TELTEL12273

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

తెలుగు దిన పత్రిక

వరంగల్ సంపుటి : 2 సంచిక : 179 శుక్రవారం 2 - 08 - 2024 పేజీలు : 08 వెల : 5



## విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలవడుతున్న

తెలంగాణ ముచ్చట్లు దిన పత్రికలో

పనిచేయుటకు జిల్లా బ్యూరో , స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గ ఆర్.సి.లు, మండల స్థాయి రిపోర్టర్లుగా
పనిచేయుటకు ఆసక్తి, ఉత్సాహం కలిగిన
యువతి యువకులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

9493669669, 9391230209


# అందుకే దేశంలో నిరుద్యోగం పెరుగుతోంది : రేవంత్ రెడ్డి



హైదరాబాద్ తెలంగాణ ముచ్చట్లు : వృత్తి నైపుణ్యం లేకపోవడం వల్ల దేశంలో నిరుద్యోగం పెరుగుతోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. అందుకే అందరికీ అన్ని రకాల నైపుణ్యాలను అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేబోతున్నామని ప్రకటించారు. ఆనాడు జవహర్ లాల్ నెహ్రూ పంచవర్ష ప్రణాళికలు తీసుకువచ్చి.. వ్యవసాయం, విద్యకు ఎంతో ప్రాధాన్యం ఇచ్చారని సీఎం వ్యాఖ్యానించారు. రెసిడెన్షియల్ స్కూల్స్ అందుబాటులోకి తెచ్చారని తెలిపారు. గురువారం నాడు అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు.

**నైపుణ్యం ఉన్నవారి కొరత ఉంది..**

దివంగత ప్రధానమంత్రి ఇందిరాగాంధీ చదువుకునే విద్యార్థులకు స్కాలర్ షిప్స్ ఇచ్చి ప్రోత్సహించారని వివరించారు. దివంగత ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ దేశానికి సాంకేతికను అందుబాటులోకి తీసుకొచ్చారని ఉద్ఘాటించారు. హైదరాబాద్‌లో ఐటీ రంగ అభివృద్ధికి ఆనాడు రాజీవ్ గాంధీ పునాదులు వేశారని గుర్తుచేశారు. ప్రపంచంలో మార్పులకు అనుగుణంగా మన విధానాల్లో కూడా ఆ మార్పులు రావాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రపంచంలో నైపుణ్యం ఉన్నవారి కొరత ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు.

**17 కోర్సులను ప్రవేశపెట్టబోతున్నాం**

“యంగ్ ఇండియా పత్రిక మహాత్మాగాంధీ మొదలు పెట్టారు. మహాత్మాగాంధీ స్ఫూర్తితో యూనివర్సిటీని ఏర్పాటు చేసుకోబోతున్నాం. లక్షలాదిమంది యువతకు ఉపాధి కల్పించడమే స్కిల్స్ యూనివర్సిటీ ఉద్దేశం. స్కిల్స్ యూనివర్సిటీపై ప్రధాన ప్రతిపక్ష నాయకులు సూచనలు ఇస్తే సంతోషించేవాళ్లం. కానీ వారు సభకు రాలేదు.. వచ్చిన వారు వాకౌట్ చేసి వెళ్లిపోయారు. స్కిల్స్ యూనివర్సిటీలో 17 కోర్సులను

మిగతా 2లో...

## నిండుసభలో మహిళల పట్ల వారి వ్యాఖ్యలు అత్యంత అవమానకరం



హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు : తెలంగాణ శాసనసభలో మహిళా నేతల పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వ్యాఖ్యలు గాను వెంటనే క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఉదయం పత్రికా ప్రకటనను విడుదల చేశారు. నిండు శాసనసభలో సీఎం, డిప్యూటీ సీఎంలు మహిళల పట్ల అత్యంత అవమానకరంగా

మిగతా 2లో...



## వయనాడ్ విలయానికి కారణమదే

### బీజేపీ నేత సంచలన వ్యాఖ్యలు

తిరువనంతపురం తెలంగాణ ముచ్చట్లు : కేరళ రాష్ట్రం వయనాడ్ జిల్లాలో కొండచరియలు విరిగిపడిన ఘటనలో మృతుల సంఖ్య అంతకంతకూ

మిగతా 2లో...

## వయనాడ్‌లో పర్యటించిన రాహుల్, ప్రియాంక

### బాధితులకు పరామర్శ



తిరువనంతపురంతెలంగాణ ముచ్చట్లు : కొండచరియలు విరిగిపడటంతో కేరళ రాష్ట్రం వయనాడ్ జిల్లాలోని రెండు గ్రామాలు తుడిచిపెట్టుకుపోవడంతో ఆత్మీయులను కోల్పోయిన బాధలో బాధితులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. వారికి భరోసాని వ్వడానికి కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ఆగస్టు 1న వయనాడ్‌లో పర్యటించారు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా వయనాడ్ పర్యటన వాయిదా పడిన ఒక రోజు తర్వాత రాహుల్,ప్రియాంకగురువారం మధ్యాహ్నం కేరళకు చేరుకున్నారు. ఇరువురు నేతలు కొండచరియలు విరిగిపడిన ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సహాయ శిబిరాలను సందర్శించారు. ఇరువురు ఉదయం 9.30కు కన్నూర్

మిగతా 2లో...

## అతి త్వరలో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తాం

- స్కిల్ వర్సిటీ ద్వారా 2లక్షల ఉద్యోగాలు భర్తీ
- అసెంబ్లీలో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ' బిల్లు
- ఉద్దేశ్యాలను వివరించిన మంత్రి శ్రీధర్ బాబు



హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : అతిత్వరలో జాబ్‌క్యాలెండర్ ప్రకటిస్తామ ని తెలంగాణ మంత్రిశ్రీధర్‌బాబు తెలి పారు. స్కిల్‌వర్సిటీద్వారా రాబోయే రోజు ల్లో2లక్షల ఉద్యోగాలుభర్తీచేస్తామని చెప్పా రు. శాసనసభలో'యంగ్ ఇండి యా స్కిల్‌యూనివర్సిటీ' బిల్లునుమంత్రి ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డారు. 2లక్షల ఉద్యోగాలు కల్పించినామరో20లక్షల మంది

మిగతా 2లో...

## బండ్ల ఇంటికి మంత్రి జూపల్లి

### - పార్టీలోనే కొనసాగాలని బుజ్జగింపులు



హైదరాబాద్,ఆగస్ట్ 1: గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ఇంటికి మంత్రి జూపల్లి కృష్ణారావు వెళ్లారు. ఆయన తిరిగి భారాసలోకి వెళ్తారనే ప్రచారం జోరుగా సాగుతున్న నేపథ్యంలో బుజ్జగించేందుకు మంత్రి వెళ్లినట్లు సమాచారం. అసెంబ్లీ ఎన్నికల్లో కృష్ణమోహన్‌రెడ్డి గద్వాల నియోజకవర్గం నుంచి భారాస అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇటీవల భారాస కార్యనిర్వాహక

మిగతా 2లో...

## ఎప్పటికైనా ధర్మమే గెలుస్తుందని ఆనాడు కన్నీళ్లతో చెప్పా

న్యూఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు :ఎస్సీ, ఎస్టీ వర్గీకరణకు సంబంధించి సుప్రీంకోర్టు తీర్పుపై ఎమ్మార్పీస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ స్పందించారు. గురువారం నాడు మీడియాతో మాట్లాడుతూ... గతంలో చంద్రబాబు నాయుడు సీఎంగా ఉన్నప్పుడు చేసిన ఎస్సీ వర్గీకరణపై ఇప్పుడు సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో ఇప్పుడు అది ఏపీలో అమలు అవుతుందన్నారు. చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ అమలు జరుగుతుందన్న నమ్మకం తమకు ఉందని






మిగతా 2లో...

## ఎస్సీ, ఎస్టీ ఉపవర్గీకరణ తీర్పును స్వాగతిస్తున్నాం

. గతంలోనే కెసిఆర్ వర్గగీకరణకు మద్దతు ఇచ్చారు

. అసెంబ్లీలో ఎమ్మెల్యే హరీష్ రావు వెల్లడి



హైదరాబాద్, ఆగస్ట్1 : ఎస్సీ, ఎస్టీ ఉపవర్గీక రణ అంశంపై సర్వోన్నత న్యాయ స్థానం ఇచ్చిన తీర్పును బీఆర్ఎస్ పార్టీ పక్షాన స్వాగతిస్తున్నామని.. హర్షం వ్యక్తం చేస్తున్నామని మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. తెలంగాణ శాసనసభలో ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పుపై హరీశ్‌రావు మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్గీకరణపై తమ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే

మిగతా 2లో...

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక



# సంపాదకీయం

## తల్లుల గర్భశోకం, దయలేని లోకం!

హమాస్ నాయకుడు ఇస్మాయిల్ హానియేను టెహరాన్‌లో ఆయన బస చేసిన చోటనే రాకెట్ దాడితో హత్య చేశారు. ఇది దుర్మార్గమైన యూదు ఉన్మాద హత్య అని హమాస్ చెబుతోంది. ఇంకా ఒప్పుకోలేదు కానీ, ఇది ఇజ్రాయిల్ చేసిన హత్యే అని తెలిసిపోతోంది. ప్రపంచంలో చెడును తగ్గించడానికి ఇదే సరైన పద్ధతి అని ఇజ్రాయిల్ మంత్రి ఒకరు ట్వీట్ చేశారు కూడా. పాలస్తీనా పోరాట చరిత్రలో ఇటువంటి హత్యలు పెద్ద ఆశ్చర్యం ఏమీ కాదు. కానీ, ఇటువంటి బోరవిరుపు, అంతర్జాతీయ సమాజాన్ని ఖాతరు చేయని తనం మాత్రం పశ్చిమాసియా సంఘర్షణలోనే కాదు, ప్రపంచమంతటా కూడా పెరిగిపోతున్న ధోరణి. ఇరాన్ కొత్త అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ ప్రమాణస్వీకారానికని హానియే ఇరాన్ వెళ్లారు. మన కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో పాటు హానియే కూడా ఆ వేడుకలో పాల్గొన్నారు. ప్రమాణకార్యక్రమం తరువాత అర్ధరాత్రి ఈ హత్య జరిగింది. ఒకపక్కన శాంతిచర్చలు జరుగుతుండగా, అమెరికా ఎన్నికల్లో సైతం పాలస్తీనా సమస్య ప్రముఖ అంశంగా పరిణమిస్తుండగా, ఈ హత్య జరిగింది. దీనికి గొలుసుకట్టు పర్యవసానాలు అనేకం ఉంటాయి. ఈ ఏడు గ్లోబల్ రాజకీయాలు మరింత ఉద్రిక్తం అవుతాయి. చంపుతామని ఇజ్రాయిల్ ముందే చెప్పింది. చిట్టచివరి హమాస్ సభ్యుడిని చంపేవరకు వదిలిపెట్టబోమని చెబుతూనే ఉంది. ఇక అధినేతను వదులుతుందా? ఏ టర్కీలోనో, ఖతార్‌లోనో ఉండగా చంపవచ్చుకదా? ఎందుకు చేయలేదు? పోయిన ఏడాది అక్టోబర్ 7నాడు హమాస్ చేసిన హత్యాకాండ వెనుక ఇరాన్ దన్ను ఉందని ఇజ్రాయిల్‌కూ, లోకానికీ కూడా తెలుసు. ఇరాన్ గడ్డ మీదనే, హమాస్ నేతను చంపి చూపించాలని ఇజ్రాయిల్ అనుకున్నది. 'గుస్ గుస్ కే మారా' అని తన గురించి నాయకుడు, నాయకుడి గురించి ప్రజలు గర్వంగా చెప్పుకుంటున్న రోజుల్లో, ఇజ్రాయిల్ చర్య సాహసోపేతమైనదిగా, 'మగతనానికి' ఆనవాలుగా కనిపించడంలో ఆశ్చర్యం ఉండదు. ఇజ్రాయిల్ మొదటి నుంచీ దాదాపుగా ఇంతే, 1948లో, 1967లో కూడా ఆ దేశానిది క్రూరమైన తెంపరి తనమే. ఐక్యరాజ్యసమితిని కానీ, ప్రపంచ దేశాల అభిప్రాయం కానీ లెక్కచేయకపోవడమే దాని నైజం. అప్పుడప్పుడు మాటవరసకు పాలస్తీనాకు న్యాయం గురించి, రెండుదేశాల పరిష్కారం గురించి మాట్లాడుతూ, చేతల్లో మాత్రం ఇజ్రాయిల్‌ను పెంచి పోషించింది అమెరికాయే. సోవియట్ రష్యా విచ్ఛిన్నమయిన తరువాత, ఇజ్రాయిల్ ప్రాధాన్యం, దుందుడుకుతనం మరింత పెరిగాయి. ఓస్లో ఒప్పందం ద్వారా పాలస్తీనా ఉద్యమం రెండడుగులు కిందికి దిగినా, ఇజ్రాయిల్ దాన్ని గౌరవించలేదు. మొత్తంగా దేశమంతటినీ యూదుల సెటిల్‌మెంట్లతో నింపేసి, పాలస్తీనా జీవితాలను అతిచిన్న భూభాగంలో శరణార్థి శిబిరాలకు, లేదా కిక్కిరిసిన జనావాసాలకు పరిమితం చేయడం దాని లక్ష్యంగా ఉంది. ఇజ్రాయిల్ దక్షిణ సరిహద్దులో ఉన్న ఎడారి ప్రాంతంలోకి గాజావాసులను పూర్తిగా తరిమేసి, వారిని అక్కడే ఉంచడం పరిష్కారమన్న జియోనిస్టుల ప్రతిపాదనకు ట్రంప్ ప్రభుత్వం వంతపాడింది కూడా. మరోపక్క, ఆరంభంనుంచి పాలస్తీనా పక్షాన ఉన్నదేశాలు ఒక్కొక్కటిగా జారిపోవడం మొదలుపెట్టాయి. చిట్టచివరగా సౌదీ అరేబియా కూడా ఇజ్రాయిల్‌తో సంబంధాలు పెట్టుకోబోతున్నప్పుడు, దానిని నివారించడానికి హమాస్ గత అక్టోబర్‌లో హంతక దాడులు చేసింది. హమాస్ 1100 మంది ఇజ్రాయిలీలను చంపగా, అందుకు ప్రతిగా ఇజ్రాయిల్ 40 వేల మంది పాలస్తీనియన్లను చంపింది. ఈ లెక్క ఇంకా పెరుగుతోంది. హానియే హత్య తరువాత ఏం జరుగుతుంది? ఈ ఘాతుకానికి జవాబు తప్పక ఇస్తామని హమాస్ సహజంగానే అంటుంది, అంది. ఇరాన్ కూడా బాధ్యులను కనుగొని చర్యలు తీసుకుంటామని అంది. హమాస్ ఎంతగా ప్రతికూల ప్రచారానికి లోనయిందంటే, ఈ చర్యను నేరుగా ఖండించేందుకు ప్రపంచ నేతల్లో చాలా మందికి నోరు రావడం లేదు. ఒకపక్క చర్చలు జరుగుతుండగా, ఇదేమిటని శాంతిప్రక్రియలో పాలుపంచుకుంటున్న ఖతార్ బాధపడింది. చైనా మాత్రం హత్యను తీవ్రంగా ఖండిస్తూ, తక్షణం కాల్పుల విరమణ జరగాలని కోరింది. తనకు ఎటు వంటి సంబంధం లేదని అమెరికా చేతులు దులుపుకుంది. హమాస్, హిజ్బొల్లా వంటి సంస్థల వెనుక ఇరాన్ ఉంటే, ఇజ్రాయిల్ చర్యల వెనుక అమెరికా ఉండాలి కదా? బైడెన్ ప్రభుత్వం ఎంతటి అవకాశవాద వైఖరితో వ్యవహరించి, ఇజ్రాయిల్‌కు మద్దతుగా నిలిచినా, రెండు దేశాల పరిష్కారం మీద, గాజాలో కాల్పుల విరమణ మీద సూత్రప్రాయంగా ఆమోదంతో ఉన్నది. ఒక సందర్భంలో 2000 పౌండ్ల బాంబులను పంపడానికి నిరాకరించింది కూడా. మునుపెన్నడూ లేని విధంగా అమెరికాలో పాలస్తీనాకు మద్దతు పెరిగింది. ప్రభుత్వంపై ఒత్తిడి పెరిగింది. మరి తన పెద్దన్న దేశానికి ఇబ్బందికరమైన పని ఇజ్రాయిల్ ఎందుకు చేస్తుంది? ఇజ్రాయిల్ ప్రస్తుత తీవ్రవాదానికి అమెరికా అండలో కాక, మరెక్కడైనా మూలాలు ఉన్నాయేమో చూడాలి. బహుశా, ప్రపంచ వ్యవస్థలో ఇప్పుడు ఏకధ్రువత కూడా చెదిరిపోవడం వల్ల పెద్ద దేశాలతో పాటు, కొంత బలమూ బలగమూ ఉన్న అనేక చిన్నా చితకా రౌడీ దేశాలు యథేచ్ఛగా వ్యవహరిస్తున్నాయనిపిస్తుంది. కాకపోతే, ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహూ అమెరికన్ కాంగ్రెస్‌లో మాట్లాడిన తీరు ఏమిటి? ఒక పక్కన బైడెన్ అతనితో శాంతి చర్చల ప్రక్రియ గురించి మాట్లాడుతుంటే, గాజా మీద బాంబుదాడులు పెంచడమేమిటి? ఇద్దరూ కూడబలుక్కుని చేశారనుకోవడానికి కూడా లేదు. తాను నష్టపోతూ అందుకు అమెరికా ఎందుకు సిద్ధపడుతుంది? ఏ విలువలూ విధానాలూ లేకుండా పోయిన అంతర్జాతీయ రాజకీయాలలో, పాలస్తీనా సమస్య ప్రచ్ఛన్న యుద్ధ కాలం నుంచి కొనసాగుతున్న పురాతన అంశం. భారతదేశం సంగతే చూద్దాము. ఇప్పటికీ అధికారికంగా పాలస్తీనాకు రెండు దేశాల పరిష్కారాన్ని భారత్ కోరుకుంటుంది.

## అందుకే దేశంలో నిరుద్యోగం పెరుగుతోంది

ప్రవేశపెట్టబోతున్నాం. స్కిల్స్ యూనివర్సిటీలో కోర్సు పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్స్ అందించాలని నిర్ణయం తీసుకున్నాం. ఏడాదికి రూ.50వేలు నామమాత్రపు ఫీజుతో కోర్సుల శిక్షణ అందించనున్నాం. అవసరమైతే ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ పిల్లలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ద్వారా ఉచితంగా అందిస్తాం. ఈరోజు సాయంత్రం స్కిల్స్ యూనివర్సిటీకి భూమిపూజ చేసుకోబోతున్నాం. ఈ సంవత్సరం 6కోర్సులకు రెండువేల మందికి అడ్మిషన్స్‌కు అవకాశం ఇస్తున్నాం. శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు ఇచ్చేందుకు కొన్ని సంస్థలు ముందుకు వచ్చాయి. భవిష్యత్‌లో జిల్లాల్లోనూ కళాశాలలు ఏర్పాటు చేసి శిక్షణ ఇచ్చే ఆలోచన చేస్తున్నాం" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## అతి త్వరలో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తాం

ఉపాధి కోసం ప్రయత్నాలు చేస్తూనే ఉంటారు. ప్రభుత్వ పరంగా అందరికీ ఉద్యోగాలు కల్పించడం సాధ్యం కాదు. గ్రాడ్యుయేట్లలో పరిశ్రమలకు కావాల్సిన నైపుణ్యాలు కొరవడ్డాయి. వారిలో స్కిల్స్ పెంపుపై పారిశ్రామిక వేత్తలు, వీసీలు, విద్యార్థులతో చర్చించాం. 'యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ' స్థాపనకు ప్రతిపాదిస్తున్నాం అని అన్నారు. విదేశాలకు వెళుతున్న విద్యార్థులు సరైన స్కిల్స్ లేకపోవడంతో రాణించలేకపోతున్నారని, అది గమనించి సిఎం రేవంత్ రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నారన్నారని అన్నారు. అన్ని కోర్సులు 50 శాతం ప్రాక్టికల్ కాంపోనెంట్ కలిగి ఉంటాయి. నైపుణ్యాలు, ఉపాధి అంతరాల పరిష్కారం కోసం ప్రత్యేక సంస్థ ఏర్పాటుకు ఆలోచన చేస్తున్నాం. స్కిల్ యూనివర్సిటీ ఉపాధి కల్పిస్తుంది.. రాష్ట్ర ఆర్థిక వృద్ధిని పెంచుతుంది. రాష్ట్రంలో మరిన్ని పరిశ్రమల స్థాపనకు ఊతమిస్తుంది. 2024-25 సంవత్సరంలో 2వేల మంది విద్యార్థులకు.. వచ్చే ఏడాది 10వేల మందికి శిక్షణ ఇస్తాం. ముచ్చర్లలో స్కిల్ వర్సిటీ కోసం శాశ్వత క్యాంపస్ ఏర్పాటు చేయబోతున్నాం అని మంత్రి తెలిపారు. నిరుద్యోగులు, యువతలో స్కిల్స్ పెంపుపై పారిశ్రామికవేత్తలు, వీసీలు, విద్యార్థులతో చర్చించామని.. రాష్ట్రంలో 'యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీ' స్థాపనకు ప్రతిపాదిస్తున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. నైపుణ్యాలు, ఉపాధి అంతరాల పరిష్కారం కోసం ప్రత్యేక సంస్థ ఏర్పాటుకు ఆలోచన చేస్తున్నట్లు చెప్పారు. రంగారెడ్డి జిల్లా ముచ్చర్లలో 4 వేల ఎకరాల్లో నగరం రూపుదాలుస్తోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అసెంబ్లీలో ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా ఆయన బుధవారం మాట్లాడారు. రాజధానిలో మరో నూతన నగరం నిర్మిస్తామని చెప్పారు. ప్రస్తుతం హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ ఇలా 3 నగరాలున్నాయని.. ముచ్చర్ల నాలుగో నగరంగా అవతరిస్తుందని స్పష్టం చేశారు. అక్కడ ఆరోగ్య, క్రీడా హబ్స్‌తో పాటుగా.. మెట్రోతో అనుసంధానిస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలో వ్యవసాయం నుంచి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వరకూ పలు రంగాలపై నూతన విధానాలు రూపొందిస్తామని సీఎం స్పష్టం చేశారు. ముచ్చర్లలో ఏర్పాటు చేసే నగరంలో వైద్య సేవల నుంచి ఉపాధి వరకూ అన్నీ లభించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తామని అన్నారు. మరోవైపు, తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో గురువారం బీఆర్ఎస్ నేతలు నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి అసెంబ్లీలో బుధవారం మహిళలపై చేసిన వ్యాఖ్యలకు క్షమాపణలు చెప్పాల్సిందేనని డిమాండ్ చేశారు. ఓ వైపు ప్రభుత్వం బిల్లులు ప్రవేశపెడుతున్నా.. ఇంకోవైపు బీఆర్ఎస్ నేతలు ఆందోళనలు కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో సభలో గందరగోళం నెలకొంది. బీఆర్ఎస్ సభ్యుల తీరుపై కాంగ్రెస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. పద్ధతి మార్చుకోవాలని హితవు పలికారు. అటు, బుధవారం నాటి అంశంపై మాట్లాడేందుకు అవకాశం అడిగిన బీఆర్ఎస్ మహిళా నేతల విజ్ఞప్తిని స్పీకర్ తిరస్కరించారు.

## బండ్ల ఇంటికి మంత్రి జూపల్లి

అధ్యక్షుడు కేటీఆర్‌తో ఆయన భేటీ కావడంతో పార్టీ మారతారని ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో కృష్ణమోహన్‌రెడ్డి ఇంటికి మంత్రి వెళ్లడం ప్రాధాన్యం సంతరించుకుంది. కాంగ్రెస్‌లో చేరిన అనంతరం స్థానికంగా ఆ పార్టీ నేతలతో ఎమ్మెల్యేకు సమస్యలు ఎదురయ్యాయని తెలుస్తోంది. గద్వాల కాంగ్రెస్ నాయకులు కొందరు కృష్ణమోహన్‌రెడ్డి చేరికను బహిరంగంగానే వ్యతిరేకించారు. ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్‌తో సమన్వయం లోపించి... కొంతకాలంగా అసంతృప్తిగా ఉన్న ఎమ్మెల్యే తాజాగా భారాసలోనే కొనసాగాలని నిర్ణయించుకున్నట్లు ఆ పార్టీ ముఖ్యనేత ఒకరు తెలిపారు. భారాసను వీడిన మరికొందరు ఎమ్మెల్యేలు కూడా తిరిగి సొంత గూటికి చేరతారని ఆ పార్టీ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.

## నిండుసభలో మహిళల పట్ల వారి వ్యాఖ్యలు అత్యంత అవమానకరం

ప్రవర్తించారని... వారి ప్రవర్తన తనను ఆశ్చర్యానికి గురిచేసిందన్నారు. వెంటనే మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డికి సీఎం, డిప్యూటీ సీఎంలు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి ఇద్దరూ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు కూడా అని చెప్పుకొచ్చారు. ఎంతో హుందాగా, ప్రజలకు సేవ చేసే గుణం వారిదన్నారు. అలాంటి మహిళ నేతలను ఇంత చులకనగా మాట్లాడటం సిగ్గు చేటని మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకులు చేసిన ఈ వ్యాఖ్యలు వారిద్దరిపై మాత్రమే కాదు మొత్తం మహిళలపై వారికున్న చులకన భావాన్ని తెలియజేస్తోందన్నారు. కచ్చితంగా మహిళలంతా కాంగ్రెస్ నేతల వ్యవహార శైలిని గమనిస్తున్నారని.. వారికి సరైన సమయంలో బుద్ధి చెప్పటం ఖాయమని కేటీఆర్ వ్యాఖ్యలు చేశారు.

## వయనాడ్‌లో పర్యటించిన రాహుల్, ప్రియాంక.. బాధితులకు పరామర్శ

విమానాశ్రయంలో దిగి రోడ్డు మార్గంలో వయనాడ్‌కు వెళ్లారు. మధ్యాహ్నానికి చూరల్‌మల చేరుకున్నారు. వీరి వెంట ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, అలప్పుజా ఎంపీ కేసీ వేణుగోపాల్ కూడా ఉన్నారు. కొండచరియలు విరిగిపడిన ప్రదేశంతో పాటు కమ్యూనిటీ హెల్త్ సెంటర్, డాక్టర్ మూపెన్స్ మెడికల్ కాలేజ్, మెప్పాడిలోని రెండు సహాయ శిబిరాలనూ సందర్శించారు. చూరల్‌మలలో ఒక్కచోటే 250 మందికి పైగా మరణించగా.. 200 మంది గాయపడ్డారు. జులై 30 తెల్లవారుజామున వయనాడ్‌లోని ముండక్కై, చురల్‌మలలో భారీ వర్షాలకు కొండచరియలు విరిగిపడి విధ్వంసం సృష్టించాయి. మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. మృతదేహాలపై పడ్డ బండరాళ్లను అడ్డుతొలగించడానికి యంత్రాలసాయంతో సహాయక చర్యలు చేపట్టారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో వయనాడ్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి గెలుపొందిన రాహుల్ గాంధీ 2024 ఎన్నికల్లో కూడా ఇక్కడి నుంచి మళ్లీ గెలుపొందారు. అయితే ఆయన గత ఎన్నికల్లో యూపీలోని రాయబరేలి నుంచీ పోటీ చేశారు. రెండింట్లో ఒక సీటునువదులుకోవాల్సిరావడంతోరాహుల్.. వయనాడ్ సీటుకి రాజీనామా చేశారు. ఈ ఎంపీ స్థానంలో ప్రియాంక గాంధీ పోటీ చేయాలని భావిస్తున్నారు.

## వయనాడ్ విలయానికి కారణమదే

పెరుగుతోంది. ఇప్పటికే 270కిపైగా మృతదేహాలను బయటకి తీయగా మరో 200లకు పైగా మృతదేహాలు బురదలో చిక్కుకుపోయాయి. కాగా.. ఈ అంశంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వాగ్వాదం ఇంకా నడుస్తోంది. ఈ క్రమంలో బీజేపీ నేత వీ మురళీధరన్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. సీఎం పినరయి విజయన్ ప్రభుత్వం నిర్లక్ష్యంతోనే కేరళ మూల్యం చెల్లిస్తోందని విమర్శించారు. జూలై 23 – 26 తేదీలలో వాతావరణ శాఖతోపాటు కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ హెచ్చరికలు జారీ చేసిందని తెలిపారు. ఎన్డీఆర్ఎఫ్ బెటాలియన్లు పంపిందని, ప్రజలను తరలించడానికి సిద్ధంగా ఉండాలని ప్రభుత్వానికి సూచిందని అన్నారు. అయితే కేరళ ప్రభుత్వం ఈ హెచ్చరికలను పట్టించుకోలేదని.. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఇదే విషయాన్ని రాజ్యసభలో వెల్లడించారని తెలిపారు.

గతంలోనే హెచ్చరించిన ఏజెన్సీలు..

వయనాడ్‌లో కొండచరియలు విరిగిపడే అవకాశం ఉందని గతంలో చాలా ఏజెన్సీలు అప్రమత్తం చేశాయని మురళీధరన్ తెలిపారు. జరగబోయే విషాదం గురించి కేరళ విపత్తు నిర్వహణ అథారిటీ 2020లోనే హెచ్చరించిందని, 4 వేల కుటుంబాలను తరలించాలని సూచించిందని అన్నారు. 'కొండచరియలు విరిగిపడిన ముండెక్కై గ్రామంలో 18 కొండచరియలు విరిగిపడే అవకాశం ఉన్న ప్రదేశాలలో ఒకటిగా జిల్లా విపత్తు నిర్వహణ ప్రణాళికలో గుర్తించారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఈ హెచ్చరికలు పట్టించుకోలేదు. రాష్ట్ర ప్రభుత్వ సాధారణ విధానం కారణంగా కేరళ ఇప్పుడు మూల్యం చెల్లిస్తోంది' అని సంచలన వ్యాఖ్యలు చేశారు.

సున్నితమైన ప్రాంతం..

కొండచరియలు విరిగిపడిన ప్రాంతాన్ని పర్యావరణ పరంగా సున్నితమైన ప్రాంతంగా అధికారులు గుర్తించారని మురళీ చెప్పారు. అయినప్పటికీ ఈ ప్రాంతంలో 300కు పైగా అక్రమ నిర్మాణాలు ఉన్నాయని.. వాటిని తొలగించడంలో కేరళ సర్కార్ విఫలమైందని ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు.

## ఎస్సీ, ఎస్టీ ఉపవర్గీకరణ తీర్పును స్వాగతిస్తున్నాం

సభా నాయకుడిగా కేసీఆర్ నవంబర్ 29, 2014లో వర్గీకరణ వెంటనే చేయాలని ఆనాడు సభలో తీర్మానం ప్రవేశపెట్టారన్నారు. కేంద్రానికి ఏకగ్రీవంగా వర్గీకరణ చేపట్టాలని డిమాండ్ చేసిన పార్టీ బీఆర్ఎస్ అని.. తీర్మానం చేయడంతో పాటు ఎస్సీ వర్గీకరణను వెంటనే చేపట్టాలని తీర్మానం కాపీని స్వయంగా కేసీఆర్ తీసుకొని వెళ్లి ఆ నాటి ఉప ముఖ్యమంత్రులు, దళిత నాయకులతో కలిసి ప్రధానిని కలిసి అందజేశా రని గుర్తు చేశారు. అంతే కాకుండా వర్గీకరణ ప్రాధాన్య తను ప్రధానికి కేసీఆర్ వివరించారని.. ప్రధాని ఆ రోజు కూడా చాలా స్పష్టంగా ఇది న్యాయమైన డిమాండ్ అనీ, దీన్ని తప్పకుండా పరిష్కరిస్తామని ఆ రోజు సానుకూలంగా స్పందించారన్నారు. అయితే, వర్గీకరణ పోరాటం సుదీర్ఘమైందని.. ఎన్నో త్యాగాలు జరిగాయన్నారు. ఎంతో మంది ప్రాణాలు అర్పించిన సంగతి మనకు తెలుసునన్నారు. ఇదే గాంధీ భవన్ దగ్గర పెట్రోల్ పోసుకొని ఆ రోజు కొందరు మాదిగలు ఆత్మాహుతికి పాల్పడితే.. అప్పటి ప్రభుత్వం కనీసం వాళ్లను పట్టించుకున్న పాపానపోలేదని మండిపడ్డారు. కానీ, ఆ మాదిగలకు కేసీఆర్.. మా ప్రభుత్వం వచ్చిన వెంటనే వారందరికీ ఎక్స్‌గ్రేషియా ఇచ్చి ఆ కుటుంబాలను ఆదుకున్న పార్టీ బీఆర్ఎస్, నాయకుడు కేసీఆర్ అని తెలిపారు. ఆ నాడు కాంగ్రెస్ పార్టీ ద్రోహం చేసిందని.. వర్గీకరణ చేయడం లేదని మందకృష్ణ మాదిగ నేతృత్వంలోని గాంధీ భవన్ వద్ద పెద్ద ఎత్తున మాదిగలు ముట్టడికి వచ్చి పోరాటం చేసేందుకు వచ్చిన విషయాన్ని గుర్తు తెచ్చుకోవాలని హితవు పలికారు. ఆ రోజు అమరులైన కుటుంబాలను కేసీఆర్ ప్రభుత్వం ఆదుకున్నది తప్ప గతంలో ఉన్న కాంగ్రెస్ పట్టించుకోకుండా అన్యాయం చేసిన పార్టీ కాంగ్రెస్ అంటూ ధ్వజమెత్తారు. ఏదిఏమైనా ఈ సందర్భం చాలా సంతోషమైన సందర్భమన్నారు. దశబ్దాలా కల నెరవేరినటువంటి రోజని.. దాంతోనే ఇవాళ బీఆర్ఎస్ పార్టీ తరఫున సుప్రీంకోర్టు తీర్పును మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నామన్నారు. అలాగే, ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్కిల్ యూనివర్సిటీకి సంబంధించిన బిల్లుకు బీఆర్ఎస్ పార్టీ తరఫున సంపూర్ణ మద్దతును తెలుపుతున్నాం. కానీ, నిన్న ఇవాళ సభ జరిగిన తీరు మా హృదయాలను గాయపరిచిందన్నారు.

## ఎప్పటికైనా ధర్మమే గెలుస్తుందని ఆనాడు కన్నీళ్లతో చెప్పా...

తెలిపారు. నాటి సందర్భంలో సీఎంగా ఎస్సీ వర్గీకరణను చంద్రబాబు నాయుడు అమలు చేశారని గుర్తు చేశారు. సుప్రీంకోర్టు న్యాయం వైపు తీర్పు చెప్పిందని.. ధర్మమే గెలిచిందన్నారు. అధర్మం తాత్కాలికంగా గెలిచినాఎప్పటికైనా ధర్మమే గెలుస్తుం దని ఆనాడు కన్నీళ్లతో ఇక్కడి నుంచి వెళ్లిపోయామని అన్నారు. ఈ విజయం కోసం 30 ఏళ్లు తపనతో కూడిన పోరాటం చేసామన్నారు. ఈ 30ఏళ్ల పోరాటంలో అమరులయిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి బిడ్డలకు ఈవిజయం అంకితం చేస్తున్నామ న్నారు. ఉద్యమాన్ని దెబ్బ తీసే కుట్రలు జరిగాయని.. కొంతమంది వెన్నుపోటు పొడిచారన్నారు. సమాజం యావత్తు మాదిగల వైపు నిలబడిందన్నారు. ఎన్నో రాజకీయ పార్టీలు, వ్యక్తులు తమ వైపు నిలబడ్డార న్నారు. న్యాయాన్ని, ధర్మాన్ని బతికించడం కోసం తమ వైపు నిలబడ్డ అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. సమాజంలో పెద్దలు, మీడియాకు కృతజ్ఞతలు తెలిపారు. అణగారిన వర్గాల వైపు, పేద వర్గాలవైపు న్యాయం నిలబడిందన్నారు. ప్రధాన న్యాయమూర్తులతో పాటు, ఇతర న్యాయమూర్తులకు కృతజ్ఞతలు తెలిపారు. తమకు అండగా నిలబడ్డ ప్రధాని మోడీ, అమిత్ షా, భుజాన వేసుకుని తమవైపు ఉన్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిలకు ధన్యవాదాలు చెప్పారు. సుప్రీంకోర్టు తాజా తీర్పును తెలుగు రాష్ట్రాల్లో విద్యా, ఉద్యోగ నియామకాల్లో అమలు చేయాలన్నారు. ప్రభుత్వాల దగ్గర ఎస్సీ, ఎస్టీ జనాభా లెక్కలు ఉన్నాయి కాబట్టి ప్రస్తుతం ఉన్న ఉద్యోగ నియామకాల్లో కూడా అమలు చెయ్యాలని కోరారు. వర్గీకరణకు సంబంధించిన జీవోలు వచ్చిన తర్వాతే ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలని... ఉద్యోగ నోటిఫికేషన్లు సరిచేసుకోవాల్సిన అవసరం ఉందని.. రీ-నోటిఫికేషన్లు ఇవ్వాలని మందకృష్ణ మాదిగ కోరారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU



# రేజోనేన్స్ శ్రీనివాస నగర్ స్కూల్ లో బ్లూ డే మరియు రైనీ డే వేడుకలు

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు** : ఖమ్మం పట్టణంలోని శ్రీనివాస నగర్ నందు గల ప్రముఖ రేజోనేన్స్ పాఠశాలలో బ్లూ డే మరియు రైనీ డే ను ఎంతో ఘనంగా నిర్వహించారు. రేజోనేన్స్ విద్యార్థులు నీటిని కాపాడండి మరియు భూమిని రక్షించండి" అనే నినాదం తో బ్లూడే మరియు రైనీ డే ను ఘనంగా జరుపుకున్నారు . ఇది కేజీ పిల్లలకు ఆహ్లాదకరమైన "నీలి రంగు" రోజు పిల్లలందరు వివిధ షేడ్స్ మరియు నీలి రంగు దుస్తులు ధరించి, తరగతి గదులను నీలిరంగు బెలూన్ల తో అలకరించి పిల్లలకు వివిధ నిలిరంగులను పరిచయం చేసారు. విద్యార్థులు వివిధ ఆటల ప్లే... వే కార్యకలాపాల ద్వార నిలం రంగు గుర్తించేలా చేశారు. నీరు, గొడుగు,బంతి, సముద్రం నీలి రంగు పడవ, పువ్వులు మొదలైన వాటి ప్రాముఖ్యతను తెలిపే నీటి చక్రం వంటి కొన్ని నీలిరంగు వస్తువులు ప్రదర్శనలో ఉండటం వలన విద్యార్థులు రంగు మరియు దాని ప్రాముఖ్యతను తెలుసుకొనే అవకశాన్ని కల్పించారు. ఈ ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ ఆర్.వి నాగేంద్ర కుమా కుమార్, నీలిమ మాట్లాడుతూ ఇటువంటి విభిన్నమైన మరియు చిన్నారులకు ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహించటం లో మా పాఠశాల ఎప్పుడు ముందుంటుందని తెలిపారు విద్యార్థులను చైతన్య వంతులను, కార్యోన్ముఖులను చేయుటకు ఈ కార్యక్రమన్ని నిర్వహించామనీ తెలిపారు, నీలి రంగు మరియు రైనీ డే వస్తువులతో ప్రాంగానమ0త కనులవిందుగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆర్.వి నాగేంద్ర కుమార్, నీలిమ, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ నాయకులు సంబరాలు



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు** : గురువారం నాడు మాదిగ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ ఏబిసిడి వర్గీకరణ కావాలని గత 30 సంవత్సరాలుగా మందకృష్ణ ఆధ్వర్యంలో చేస్తున్న ఉద్యమానికి ఈరోజు భారత సుప్రీం ధర్మాసనం ఏబిసిడి వర్గీకరనను అమలు చేయాలని తీర్పునివ్వడం జరిగినది. అందుకు అభినందనలు తెలియజేస్తూ 30 సంవత్సరాలుగా పోరాడుతున్న ఎమ్మార్పీఎస్ విజయం సాధించిన సందర్భంలో ఎమ్మార్పీఎస్ నాయకులు భాజపా నాయకులు కలసి చింతకాని పురవీధులలో ఊరేగింపు చేస్తూ సంబరాలు నిర్వహించటం జరిగినది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ భాజపా నాయకులు మాట్లాడుతూ ఈ రిజర్వేషన్ కు పూర్తిగా మద్దతు పలికి రిజర్వేషన్ అమలు కావటానికి సహ సహకరించిన భారతీయ జనతా పార్టీ పెద్దలకు భారత ప్రధాని నరేంద్ర మోడీకి 30 సంవత్సరాలపాటు రిజర్వేషన్ కోసం పోరాడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు మంద కృష్ణ కి ఈ 30 సంవత్సరాల పాటు వారి అడుగుజాడల్లో నడిచి పోరాటం చేసినటువంటి ప్రతి ఒక్కరు ప్రతి ఒక్కరికి ఈ ఉద్యమానికి సహకరించినటువంటి అన్ని వర్గాల ప్రజలకు నాయకులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ రిజర్వేషన్ల అమలు జరగడం కోసం ప్రత్యేకంగా కృషిచేసి శ్రద్ధ వహించిన భారత ప్రధాని నరేంద్ర మోడీ కి ఉద్యమ యోధులు మందకృష్ణ కి పాలాభిషేకం చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు తో పాటు భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కొండా గోపి, నాయకులు అనగాని రామారావు, కోరికపల్లి శ్రీను, గోదా మంగయ్య, ఉమ్మినేని లక్ష్మయ్య, హరి, హేమంత్, బక్క సత్యమూర్తి,నాగచారి తదితరులు పాల్గొన్నారు. యంఆర్పీయస్, యంయస్పీ నాయకులు పగిడిపల్లి రవీంద్ర, కట్టా వేంకటేశ్వర్లు, చిర్రా ఉపేంద్ర, వేల్పుల హరిక్రిష్ణ, చాట్ల రాజేష్, కొమ్ము జాన్ రాజ్ వేల్పుల నాగుల్ మీరా, లవ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సిగ్గు..సిగ్గూ..!

## - కొత్త పార్లమెంటు భవనమంట ఇదిగో చూడండి..లోపల అంతా డొల్లా

## - చిన్నపాటి వానలకే కురుస్తున్న..దేశ అత్యున్నత ప్రజాస్వామ్య సౌధం




**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు** : రూ. 862 కోట్లతో నిర్మించిన ఈ భవనం 2023 మే లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. సుమారు వందేళ్ళ పాత పార్లమెంటు భవనం బాలేదనే సాకుతో కొత్తగా నిర్మించిన ఈ కార్పొరేట్ బిల్డింగు.. ఏడాది గడిచిందో లేదో.. ఇదిగో ఇలా నీరు కారుతోంది. నింగి నుంచి జల్లు పడుతుంటే.. కోట్లాది రూపాయల ప్రజల సొమ్ముతో నిర్మించిన దేశ అత్యున్నత ప్రజాస్వామ్య సౌధం.. ఇదిగో పై దృశ్యంలో చూయించినట్లు గుడారం మాదిరి కారుతోంది. కింద బకెట్ పెట్టి మరీ.. సర్దుకుంటున్న దుస్థితి నెలకొంది. ప్రచార ఆర్భాటం తప్పితే.. పక్కా ప్రణాళిక పనులు లేవని దీనిని బట్టి స్పష్టంగా తెలుస్తోంది. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురా%శీ% రెడ్డి స్పందిస్తూ..మోదీ పాలనలో ప్రచార ఆర్భాటాలు తప్పితే.. ఆచరణలో అంతా డొల్ల అని ఢిల్లీ నుంచి గురువారం ఓ ప్రకటనలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి పేర్కొన్నారు. ఈ బీజేపీ పాలనలో ప్రజలకు దక్కేది శూన్యమని తెలిపారు. కార్పొరేట్ కార్యాలయ హంగులు తప్పితే..పదికాలాల పాటు మన్నికయ్యేలా.. రేపటి తరాలకు ఆదర్శంగా నిలిచేలా నిర్మించాలనే ఉద్దేశమే వారికి లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

# బ్యాంకుల రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థిక అభివృద్ధి సాధించాలి

## - ఆర్‌బిఐ ఎల్‌డీవో పల్లవి , డీఆర్‌డీవో ఉమాదేవి

## - పెద్దమందడి ఏపీజీవీబీ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు





**వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు:** బ్యాంకులు అందించే వివిధ రకాల సేవలను , రుణాలను సద్వినియోగం చేసుకుని ఖాతా దారులు ఆర్థికాభివృద్ధి సాధించాలని ఆర్‌బిఐ ఎల్‌డీవో పల్లవి , డీఆర్‌డీవో ఉమాదేవి సూచించారు. గురు వారం ఏపీజీవీబీ బ్యాంకు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు కార్యక్రమానికి ఆర్‌బీఐ ఎల్‌డీవో పల్లవి, ఎల్‌డీఎం కౌశల్ కిషోర్ పాండే, డీఆర్‌డీవో ఉమాదేవి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...వివిధ బ్యాంకులలో తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి తిరిగి అధిక రుణాలను పొందాలని మొబైల్ బ్యాంకింగ్ , ఇంటర్‌నెట్ బ్యాంకింగ్ సేవల గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని , సైబర్ సెక్యూరిటీ గురించి వారు ఖాతాదారులకు వివరించారు. ప్రతి ఖాతాదారుడికి కూడా తప్పనిసరిగా నామిని ఉండేలా చూసుకోవాలని సూచించారు. రుణాలను సకాలంలో చెల్లించడం తో పాటు బ్యాంకుల్లో పొదుపులు చేసుకోవాలని సూచించారు. ఎఫ్ఎల్‌సి కౌన్సిలర్ సురేష్ రెడ్డి మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు సామాజిక భద్రత పథకాలైనా పీఎంజెజెబీవై, పీఎంఎస్‌బీవై ఇన్సూరెన్స్ చేసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఏపీవై లో భాగస్వాములు కావాలని కోరారు. మోసపూరిత కాల్స్ నమ్మకూడదని ఓటీపీలు ఎవరికి కూడా చెప్పకూడదని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో డీపీఎం భాషా నాయక్, ఏపీఎం నాగమణి, ఏపీజీవీబీ బ్రాంచ్ మేనేజర్ జ్ఞానేష్ గౌడ్, ఫీల్డ్ ఆఫీసర్స్ అరుణ్ క్రాంతి, దక్షేశ్వర్ రెడ్డి, ఎల్‌డీఎం ఆఫీస్ సిబ్బంది సాయికుమార్, ఖాతాదారులు, గ్రామ పెద్దలు ,బ్యాంకు మిత్రలు పాల్గొన్నారు.

# లేళ్ళ అప్పిరెడ్డిని ఘనంగా సన్మానించిన నూరి ఫాతిమా

**గుంటూరు తెలంగాణ ముచ్చట్లు :** వైస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శాసనమండలి ప్రతిపక్ష నేతగా నియమితులైన ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి గురువారం ఉదయం గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని మంగళదాస్ నగర్ లో ఉన్న మాజీ శాసనసభ్యులు మహమ్మద్ ముస్తఫా నివాసానికి విచ్చేసిన సందర్భంగా ఎమ్మెల్సీ అప్పిరెడ్డి ని శాలువాతో సత్కరించిన వైసిపి తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త షేక్ నూరి ఫాతిమా. ఈ కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గం కార్పొరేటర్లు వివిధ శాఖల మాజీ చైర్మన్లు, డైరెక్టర్లు, జంబో కమిటీ సభ్యులు, పలువురు వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# పెద్దమందడి బిసి బాలుర వసతి గృహంలో వైద్య శిబిరం

## - సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులకు అవగాహన

## - వైద్య అధికారి రేఖ

**వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు:** పెద్దమందడి బిసి బాలుర వసతి గృహంలో గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. వైద్యాధికారి రేఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి విద్యార్థులకు సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు సూచనలు చేశారు. అనంతరం విద్యార్థులను పరీక్షించి వారికి మందులు పంపించడం జరిగింది. ఈకార్యక్రమంలో హాస్టల్ వార్డెన్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతిపక్షంలో ఉన్న ప్రజలకు అందుబాటులో ఉండాలి

## - భవిష్యత్తులో పార్టీ నిర్మాణంపై దృష్టి పెట్టాలి

## - స్థానిక సంస్థలకు సిద్ధంగా ఉండాలని కార్యకర్తలకు సూచన

## - మాజీమంత్రి నిరంజన్ రెడ్డి



**వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు:** వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామంలో పెద్దమందడి మండల మాజీ జడ్పిటిసి రఘుపతి రెడ్డి నివాసంలో వెల్టూర్, బలిద్ పల్లి గ్రామాల నాయకులతో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నా సరే ప్రజలకు అందుబాటులో ఉండాలని, కార్యకర్తలను కాపాడుకోవాలని భవిష్యత్తులో పార్టీ నిర్మాణం మీద దృష్టి పెట్టాలని నాయకులకు దిశా నిర్దేశం చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి. ప్రజల మధ్యలో ఉండి సమస్యల మీద అధికారుల దృష్టికి తీసుకెళ్లాలి . అని పార్టీ శ్రేణులకు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సూచించారు.

# పెద్దమందడి సాగునీటి కోసం బుద్ధారం చెరువును సందర్శించిన మండల కాంగ్రెస్ నాయకులు



వనపర్తి జిల్లా పెద్దమందడి మండలానికి బుద్ధారం చెరువు నుండి సాగునీరు అందించేందుకు ఎమ్మెల్యే మేఘా రెడ్డి గారి ఆదేశాలను ప్రకారం బుద్ధారం బ్రాంచ్ కెనాల్ ను సందర్శించి కెనాల్ ద్వారా పెద్దమందడి మండలానికి సంబంధించిన రైతులకు సాగునీరు అందించేందుకు కసరత్తు చేస్తున్నామని మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి గారు మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్ గారు మాజీ వెల్టూరు సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి గారు మాజీ ఎంపీటీసీ రామచంద్రయ్య గౌడ్ గారు మాది జెడ్పిటిసి వెంకటస్వామి గారు మరియు ఎస్ఎంసి చైర్మన్ టైలర్ రవి గారు టిఎంఆర్ నాయకులు %o% రాఘవేందర్ మరియు మాజీ సర్పంచ్ సతీష్ గారు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది



# అర్హుల అందరికీ త్వరలోనే రేషన్ కార్డులు

## - రేషన్ కార్డుల జారీకి క్యాబినెట్ ఆమోదం

## - బి ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు:** గత పది ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో రేషన్ కార్డు లేక నిరుపేదలు ఎంతగానో ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని నేడు అర్హులందరికీ రేషన్ కార్డుల పంపిణీకి కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. గురువారం నిర్వహించిన క్యాబినెట్ సమావేశంలో రేషన్ కార్డుల పంపిణీకి వెంటనే చర్యలు చేపట్టేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని ఆయన తెలిపారు. నిరుపేద కుటుంబాల్లో అతి కీలకంగా ఉపయోగపడే రేషన్ కార్డు లు లేక చాలామంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారికి త్వరలోనే రేషన్ కార్డులు అందుతాయని ఆయన సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలుపరుస్తుందని ఎవరు ఎక్కడ కూడా నిరుత్సాహానికి గురి కాకూడదని అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వ పథకాల ఫలాలు అందించేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నామని ఆయన వివరించారు. అన్నదాతల నడ్డి విరిచేందుకు గత పాలకులు ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేసేందుకు భూమాత గా మారుస్తూ క్యాబినెట్ నిర్ణయం తీసుకుందని ఆయన వివరించారు.

# ఔదార్యం చాటుకున్న పూర్వ విద్యార్థులు



**కుక్కునూరు డివిజన్, తెలంగాణ ముచ్చట్లు :** కుక్కునూరు ఉన్నత పాఠశాల్లో 1997-1998 పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు గొప్ప మనసుతో ఔదార్యం చాటారు. తమతో చదువుకున్న మాచర్ల. కల్పన బాబు అనే స్నేహితుడు నాలుగేళ్ల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మిత్రుని కుటుంబానికి మేమున్నాం అంటూ.. ఆ బ్యాచ్ విద్యార్థులు పెద్ద మనసు చేసుకొని మహా సంకల్పంతో ముందుకొచ్చారు. కల్పన బాబు కుటుంబ సభ్యులు భార్య లక్ష్మి ముగ్గరు కుమార్తెలను ఉన్నారు. ముగ్గురు కుమార్తెల పేరిట ఒక్కొకరికి రూ 20 వేలు నగదు, చొప్పున మొత్తం రూ 60 వేల రూపాయలు కుక్కునూరు పోస్టాఫీసులో డిపాజిట్ చేశారు. ఈ కార్యక్రమానికి 1997-1998 పదో తరగతి చదువుకున్న 40 మంది విద్యార్దులు తమ సహాయ సహకారాలు అందించిన తరువాత అందుబాటులో ఉన్న పూర్వ విద్యార్థులు ఈ కార్యక్రమం జరిపించారు..

# మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు కంటి పరీక్షలు



**శామీర్ పేట, తెలంగాణ ముచ్చట్లు :** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల జగద్గిరిగుట్ట, శామీర్ పేట్ లోని గురువారం కళాశాల వైద్యురాలు డాక్టర్ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో విజయ సాయి హై క్లినిక్ నుండి జె అనిల్ కుమార్, టి కిరణ్ కుమారి తదితర బృందం విచ్చేసి విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన విద్యార్థులకు కళ్ళజోడు కూడా అందజేస్తున్నట్లుగా ప్రిన్సిపాల్ డా:ఇశ్రత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# శిక్షణ ను సద్వినియోగం చేసుకొని నైపుణ్యం మెరుగుపర్చుకోవాలి

## -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్





**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** శిక్షణ ను సద్వినియోగం చేసుకొని నైపుణ్యం మెరుగుపర్చుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కలెక్టర్, నగరంలోని ఐటీ హబ్ ను సందర్శించి, నిర్వహిస్తున్న ఐటీ కంపెనీల కార్యకలాపాలను పరిశీలించారు. అనంతరం తెలంగాణ అకాడమి ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ సెంటర్, లెర్నెట్ స్కిల్స్ జనరేషన్ సంయుక్తంగా చేపడుతున్న ఫుడ్ అండ్ బేవరేజ్ (స్టీవార్డ్) నైపుణ్య శిక్షణ వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. శిక్షణ పొందుతున్న విద్యార్థులతో కలెక్టర్ ముఖాముఖిగా శిక్షణ వివరాలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు భవిష్యత్తులో మంచి విజయాలు సాధించేందుకు పట్టుదలతో కృషి చేయాలన్నారు. వృతి నైపుణ్య విద్యలో సామర్థ్యాలు పెంపొందించుకోవాలన్నారు. సబ్జెక్టులో వెనుకబడకుండా ప్రయత్న లోపం లేకుండా దృష్టి పెట్టాలన్నారు. వృతి విద్యలో సామర్థ్యాలు సాధించడంతో పాటు తెలుగు, ఇంగ్లీష్ భాషలలో చక్కగా మాట్లాడడం, భావ వ్యక్తీకరణ శక్తిని కలిగి ఉండేటట్లుగా తయారవ్వాలన్నారు. తమ తమ సబ్జెక్టులలో విద్యార్థులకు బోధించేటప్పుడు తప్పకుండా బోధనోపకరణాలను ఉపయోగిస్తూ అర్థం చేయించాలని కలెక్టర్ అన్నారు. జీతం కోసం కాదు, జీవితం కోసం ఉద్యోగం ముఖ్యమని ఆయన అన్నారు. చిన్న అవకాశం వచ్చినా వదులుకోవద్దని, పురోగతి వైపు మన లక్ష్యం ఉండాలని ఆయన తెలిపారు. తాను పలు ఉద్యోగాలు మారి, ఈ స్థాయికి వచ్చానని, కష్టపడితే తప్పకుండా ఫలితం ఉంటుందని కలెక్టర్ అన్నారు. ప్రభుత్వం మంచి ఉద్దేశంతో అనేక పథకాలు చేపడుతున్నదని, వాటిపై యువత అవగాహన పెంచుకోని, సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, లేకపోతే కుటుంబాలు చిన్నాభిన్నమవుతాయని ఆయన తెలిపారు. ఏ ఉద్యోగం వచ్చినా ముందడుగు వేయాలని, చిన్న పెద్ద తేడా లేకుండా ముందుకెళ్లాలని ఆయన సూచించారు. మహిళలు పెద్ద ఎత్తున ఉద్యోగాలు పొందాలని అర్థిక అభివృద్ధి సాధించాలని ఆయన అన్నారు. ప్రతి కుటుంబానికి ఉద్యోగం అవసరమని అవకాశాలను వినియోగించుకొని ఉద్యోగాలు పొందాలని అన్నారు. యువతకు ఉపాధి కల్పించే లక్ష్యంతో వృత్తి విద్యలో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ సందర్శన సందర్భంగా సెంటర్ రీజనల్ మేనేజర్ అశోక్ కుమార్ నాయక్, తదితరులు ఉన్నారు

# వరద కష్టాల్లో ప్రభుత్వ అధికారులు బాగా పనిచేశారు

## – గతంకన్నా మిన్నగా సహాయ సహకారాలు అందించాం – జడ్పీ.టి.సి. వాళ్ళ రంగారెడ్డి



**వి.ఆర్.పురం, తెలంగాణ ముచ్చట్లు :** వరద కష్టాల్లో ప్రజలకు సేవలందించడంలో ప్రభుత్వ అధికారుల పనితీరు అద్భుతంగా!ఉందని జడ్పీ.టి.సి.వాళ్ళా రంగారెడ్డి, కితాబిచ్చారు. గురువారం జడ్పీ.టి.సి. వాళ్ళ రంగారెడ్డి, చాంబర్ లో తెలుగుదేశం పార్టీ,మండల కార్యదర్శి బురకా కన్నారావు,అధ్యక్షతన మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జడ్పీ.టి.సి,వాళ్ళ రంగారెడ్డి,మాట్లాడుతూ!2024 జులై మాసంలో,గోదావరి,వరద 55 అడుగులురావడం జరిగిందని,ఈ భారీ వర్షాలు,వరదలు,వరరాచంద్రాపురం, మేజర్ పంచాయతీలో అధిక గ్రామాలు గురైనాయని, కానీ అధికారులు ఎక్కడా కన్ఫ్యూజ్ కాకుండా!ప్రతీ కుటుంబానికి 3000/-రూపాయలు,తార్పాలిన్,నిత్యావసర సరుకులు,అందించడం జరిగిందన్నారు.ప్రజలకు ఇబ్బందులు లేకుండా!స్థానిక రంపచోడవరం,ఎమ్మెల్యే ఉచిత వాహనాలు,అందించి సహాయం చేశారని,ఆయన గుర్తుచేశారు. ఉచితంగా ఇంట్లో సామాన్లు పునరావాస,కేంద్రాలకు చేరవేసేందుకు ఎంతగానో ఉపయోగపడ్డాయని ఆయన అన్నారు.అలాగే గోదావరి,దగ్గరగా ఉన్న, గ్రామాల్లో"బోట్లును "అందుబాటులో ఉంచడం జరిగిందని ఆయన తెలిపారు. పెల్లి అయి,రేషన్కార్డులేనివారికి తక్షణ సహాయం క్రింద 25 కేజీల బియ్యం,కిరోసిన్,నూనె,ఉల్లిపాయలు,దుంపలు,కందిపప్పు,ఇచ్చారని ఆయన చెప్పారు.గతం కంటే తెలుగుదేశం ప్రభుత్వం అద్భుతమైన పెర్ఫార్మన్స్ చేసిందని,ఈవరదల్లో ప్రజలతో మమేకంఅయి,పనిచేసిన అధికారులందరికీ కూటమి ప్రభుత్వం తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ఆయన స్పష్టంచేశారు. ఈసమావేశంలో మాజీ జడ్పీ.టి.సి.ముత్యాల రామారావు,రాష్ట్రతెలుగు యువత ఆర్గనైజింగ్ కార్యదర్శి బొర్ర నరేశ్ కుమార్,రాష్ట్ర ఎస్.సి,సెల్ కార్యదర్శి సవలం రాజేంద్రప్రసాద్, ముత్యాల సిద్దు,పాయం రామారావు,ముత్యాల రమేష్,సోడి వెంకమ్మ,బూత్ ఇంచార్జిలు,కార్యకర్తలు తదితరులు హాజరయ్యారు.



# ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలి

## నిరసనలతో భగ్గుమన్న జల్ పల్లి మున్సిపాలిటీ

**జల్ పల్లి తెలంగాణ ముచ్చట్లు :** మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని జల్ పల్లి మున్సిపల్ షాహిద్ నగర్ చౌరస్తాలో జల్ పల్లి మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్లు శ్రీ. హమీద్ (షర్ఫుద్దీన్ ), మాజీ ఎంపిటిసి యంజాల జనార్దన్ ఆధ్వర్యంలో... మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డిని వ్యక్తిగత విమర్శలతో అవమానపరిచిన సీఎం రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలుపటం జరిగినది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.... నిన్న అసెంబ్లీలో జరిగిన ఘటన చాలా బాధాకరం, ఒక ఉన్నత పదవిలో ఉండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చౌకబారు వ్యక్తిగత విమర్శలు మహిళా శాసనసభ్యుల మీద చేయడం శోచనీయమని అన్నారు. ఇందుకు రాబోయే రోజుల్లో తగిన మూల్యం చెల్లించుకుంటారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరియు తక్షణమే వ్యాఖ్యలు ఉపసంహరించుకుని సబితా ఇంద్రా రెడ్డికి క్షమాపణ చెప్పాల్సిందిగా డిమాండ్ చేస్తున్నామని అన్నారు,అదేవిధంగా అసెంబ్లీ రికార్డులను తొలగించాలని స్పీకర్ గారిని కోరుచూ.. శాసనసభలో కాంగ్రెస్ ప్రభుత్వ మంత్రులు ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రితో సహా వారు మాట్లాడుతున్న భాష ప్రవర్తన మీద నభ్య నమాజం చిదరించుకుంటుందని తెలిపారు..ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు బాదర్, సీనియర్ నాయకులు సయద్ పటేల్, ఎండి కరీం, మన్సూర్ అలీ, మన్నన్, నాగేష్, సలీం, సయ్యద్ ఆరిఫ్, మగ్దూం, సమీర్,ఎండి జావేద్, అర్జున్, హుస్సేన్, హమీద్ బిన్ సిద్ధిక్ మరియు సోషల్ మీడియా కన్వీనర్ సయ్యద్ అబ్బాస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల రుణమాఫి సందేహాలు తీర్చేందుకు వ్యవసాయ శాఖా, బ్యాంకు అధికారులు సమన్వయంతో పనిచేయాలి

## - రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డిసీఎంఎస్ చైర్మన్ కొత్వాల



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, తెలంగాణ ముచ్చట్లు :** :రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ విషయంలో రైతుల్లో నెలకొన్న సందేహాలు తీర్చేందుకు వ్యవసాయ శాఖా అధికారులు, బ్యాంకు అధికారులు సమన్వయంతో పనిచేసి, రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. రైతు రుణమాఫీ విషయమై రైతులు కొత్వాల ను సంప్రదించగా గురువారం ఆయన స్థానిక వ్యవసాయ శాఖా కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖా అధికారులతో కొత్వాల మాట్లాడుతూ రేషన్ కార్డు లేని వారు, ఆధార్ కార్డులో పొరపాట్లు దొర్లి అర్హులైన రైతులకు కూడా రుణమాఫీ కానీ వారు వివరాలు, వాటి సవరణలు రైతులకు వివరించాలన్నారు. పట్టాదారు పాస్ బుక్ ఉండి కూడా రుణమాఫీ కానీ వారి నుండి డాక్యూమెంట్లు తెప్పించి, నివేదికలు తయ్యారు చేయాలన్నారు. పాస్ బుక్ ఉండి కూడా రుణమాఫీ కానీ రైతులు తమ పాస్ బుక్, ఆధార్ కార్డు సొసైటీ కార్యాలయంలో సమర్పించాలన్నారు.

**లీడ్ బ్యాంకు మేనేజర్ తో మాట్లాడిన కొత్వాల**

బ్యాంకు ల మధ్య అవగాహనా లేక రుణమాఫీ అయిన రైతుల జాబితాను ప్రకటించడం లేదని, దాని వలన రైతులు అయోమయంలో వున్నారని, వెంటనే మొదటి, రెండు దశల రుణమాఫీ అయిన రైతుల వివరాలను వెల్లడించేలా బ్యాంకు అధికారులను ఆదేశించాలని లీడ్ బ్యాంకు మేనేజర్ తో అన్నారు. ఈ మేరకు కొత్వాల ఆయనతో ఫోన్ లో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖా అధికారి పి.శంభో శంకర్, ఏఈఓ లు భాను, శాంతి, అనురిక, సొసైటీ సీఈఓ జి. లక్ష్మీనారాయణ, డైరెక్టర్ చౌగాని పాపారావు, కాంగ్రెస్ నాయకులు గండు భరత్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక



# తల్లిపాల వారోత్సవాలను విజయవంతం చేయండి

## కలెక్టర్ జితిష్ .వి పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం,తెలంగాణ ముచ్చట్లు :** స్థానిక సమీకృత జిల్లా కలెక్టరేట్ నందు జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాల పోస్టర్ ను జిల్లా కలెక్టర్ జీతిష్ వి.పాటిల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు ఆసుపత్రిలో ప్రసవించే తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యత వివరించి ఆరోగ్య తెలంగాణ నిర్మాణానికి ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని తెలిపారు. అదేవిధంగా మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు ఆరోగ్య శాఖ సమన్వయంతో తల్లిపాల సంస్కృతి వలన తల్లులకు మరియు పిల్లలకు కలిగే ప్రయోజనాలపై అవగాహన కలిగించాలని, బిడ్డ పుట్టిన మొదటి గంటలోనే తల్లిపాలు ప్రారంభించడం, మొదటి ఆరు నెలలు వయసు వరకు తల్లిపాలు మాత్రమే ఇప్పించడం, ఆరు నెలల మీదట అనుబంధ కుటుంబ ఆహారం అదనంగా ప్రారంభించడం, తల్లిపాలు రెండు సంవత్సరాల వయసు వరకు లేదా వీలైనంత ఎక్కువ కాలం ఇప్పించడం మరియు సరైన పోషణ విధానం పై వారికి వివరించాలని పేర్కొన్నారు. ఆగస్టు మొదటి వారంలో నిర్వహించే ఈ అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలను క్షేత్రస్థాయిలో షెడ్యూల్ ప్రకారం నిర్వహించి మెరుగైన ఫలితాలు రాబట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని వేల్పుల విజేత, పోషణ అభియాన్ జిల్లా సమన్వయకర్త పొనుగోటి సంపత్, జిల్లా ప్రాజెక్ట్ అసోసియేట్ బి.రాము, ప్రాజెక్ట్ స్థాయి కోఆర్డినేటర్లు రామకృష్ణ, శ్రీకాంత్, సోనీ తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రేవంత్ దిష్టిబొమ్మ దహనం చేసిన బిఆర్ఎస్ మేయర్, కార్యకర్తలు



**పిర్జాదిగూడ, తెలంగాణ ముచ్చట్లు :** బీఆర్ఎస్ పార్టీ సీనియర్ మహిళా శాసనసభ్యులు సబితా ఇంద్రారెడ్డి, సునీత లక్ష్మారెడ్డిల పైన ముఖ్యమంత్రి చేసిన నీచమైన వ్యాఖ్యలకు నిరసనగా ముఖ్యమంత్రి రేవంత్ దిష్టిబొమ్మల దహనానికి భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ...తెలంగాణ సంస్కృతిలో ఆడబిడ్డలకు ప్రత్యేక గౌరవం, స్థానం ఉందని కనీస సోయి లేకుండా ఆడబిడ్డలను నమ్ముకుంటే ఆగమైతావంటూ, ఆడబిడ్డలను నమ్ముకుంటే ముంచుతారంటూ... జీవితం బస్టాండ్ పాలవుతుందంటూ ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా తన స్థాయి మరిచి చేసిన నీచమైన వ్యాఖ్యలను ప్రతి ఒక్కరూ ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. సీఎం వ్యాఖ్యలు కేవలం ఇద్దరు మహిళా ఎమ్మెల్యేల గురించి కాదని, తెలంగాణ మహిళలందర్నీ ఆయన అవమానించారని, మహిళలంటే కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిన్నచూపు ఇప్పుడు అందరికీ అర్థమైందని తెలంగాణలోని మహిళలందరికీ రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, మధుసూధన్ రెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి, సీనియర్ నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, ఏనుగు మనోరంజన్ రెడ్డి, జావీద్ ఖాన్, యూత్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డీ, బాలరాజు, యాసారం శ్రీనివాస్, జగన్ రెడ్డి, జోగి రెడ్డి,కిరణ్,కైసర్,మల్లం వెంకటేష్ గౌడ్,శ్యామల నర్సింహా,శంకర్ రావు,కళ్యాణి, ఇందిరా, మల్లిక, పుష్ప, తదితరులు పాల్గొన్నారు.

# రఘునాథఫాలెంలో స్వామి నారాయణ ట్రస్టు గురుకుల విద్యాలయం

## -మంత్రి తుమ్మల







**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** ఖమ్మం జిల్లా రఘునాథఫాలెం మండలంలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో స్వామి నారాయణ ట్రస్ట ఆధ్వర్యంలో గురుకుల విద్యాలయం కొలువుదీరనుండటంతో విద్యార్థులకు విలువలతో కూడిన విద్య అందుబాటులోకి రానుందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రఘునాథపాలెం మండలంలో 13.07 ఎకరాల విస్తీర్ణంలో కేజీ నుంచి 12 వ తరగతి వరకు గురుకుల విద్యాలయం నెలకొల్పడానికి మార్కెట్ ధరకు భూమిని కేటాయించినందుకు గానూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి తుమ్మల గురువారం కృతజ్ఞతలు తెలిపారు. అత్యున్నత ప్రమాణాలతో అంతర్జాతీయ విద్యాసంస్థల కన్నా తక్కువ ఫీజులతోనే సీబీఎస్ ఈ సిలబస్ తో విద్యాలయం కొలువుదీర బోతోందన్నారు. స్వామి నారాయణ గురుకుల ట్రస్ట్ భారతీయ సంస్కృతి ప్రతిభింబించే విధంగా ఉంటుందన్నారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలతోపాటు పక్కనే ఉన్న జిల్లాల్లోని 500 మంది విద్యార్థులకు విలువలతో కూడిన విద్య అందుతుందని అభిప్రాయపడ్డారు. స్వామినారాయణ్ గురుకుల ట్రస్ట్ గత 77 సంవత్సరాల పైగా సామజిక సేవలో నిమగ్నమై ఉందన్నారు.దేశ వ్యాప్తంగా 58 గురుకుల విద్యాసంస్థలను స్థాపించడంతోపాటు అమెరికా, బ్రిటన్,కెనడా, ఆస్ట్రేలియా దేశాలలో గురుకులాలను ఏర్పాటు చేసి అత్యున్నత ప్రమాణాలతో ఇంటర్నేషనల్ విద్యా సంస్థల కన్నా తక్కువ ఫీజులతోనే చక్కని వసతి, భోజన సదుపాయాలు ఏర్పాటు చేసిందన్నారు. డేస్కాలర్ విద్యార్థులకు రవాణా సౌకర్యాలు కల్పిస్తున్నారని మంత్రి కొనియాడారు. జాతీయ స్థాయి విద్యా రంగంలో పలు అవార్డులను అందుకున్న ఈ గురుకుల సంస్థ ఖమ్మం జిల్లాకు రానుండటం భావి విద్యార్థులకు వరమన్నారు. గురుకుల విద్యాలయం ఏర్పాటుతో స్థానికంగా ఉద్యోగ అవకాశాలు దక్కుతాయన్నారు.

# గ్రామపంచాయతీలలో పారిశుద్ధ్య పనులు చేయించండి

## -కొట్టి వెంకటేశ్వరరావు -ఎంపీడీఓ, ఎంపీఓ లకు మెమోరాండం ఇచ్చిన లక్ష్మీదేవిపల్లి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,తెలంగాణ ముచ్చట్లు :** మండలం లోని 31 గ్రామపంచాయతీల్లో పేరుకుపోయిన చెత్త చెదారం తొలగించి పారిశుద్ధ్య పనులు వెంటనే చర్యలు చేపట్టాలని లక్ష్మీదేవిపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు మండల అధికారులకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు తెలంగాణలో నూతన కాంగ్రెస్ ఏర్పడి నేటికీ ఎనిమిది నెలలు గడిచినప్పటికీ గ్రామాల్లో నాటి నుండి నేటి వరకు పారిశుద్య పనులు మందగించాయని, గ్రామాభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉండి వీదులు వాడలు మొత్తం మురికి కూపాలను తలపిస్తున్నాయన్నారు. కనీసం మురికిగుంటల వద్ద బ్లీచింగ్ చల్లే నాధుడు కూడా కరువయ్యారని, వర్షాకాలం సీజన్ కావడంతో ముఖ్యంగా గ్రామాలలో దోమలు ఈగలతో ప్రజలు విషజ్వరాల బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. మంచినీటి బావుల్లో బ్లీచింగ్ వేసే పరిస్థితి కూడా లేకపోవడంతో ప్రజలు కలుషితమైన నీటిని తాగవలసి వస్తుందని గ్రామాల్లోని వీధి దీపాలు వెలిగి పరిస్థితి లేదని, ఇదేంటి అని పంచాయతీ వర్కర్లు అడిగితే మాకు ఇప్పటి వరకు సరైన జీతం రాలేదని వాపోతున్నారు ఇకనైనా అధికారులు నిద్రమత్తు వీడి గ్రామాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం తదితర సమస్యలను పరిష్కరించి పంచాయతీలకు రావాల్సిన నిధులను తక్షణమే విడుదల చేయాలని, బిఆర్ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు, ఉర్దూఘర్ మాజీ చైర్మన్ అన్వర్ పాష, లక్ష్మిదేవిపల్లి మండల కో ఆప్షన్ సభ్యులు జక్కుల సుందర్, ఆత్మ కమిటీ డైరెక్టర్ శేషాద్రి వినోద్, ఎంపీటీసీ కొల్లు పద్మ, టీ టైపు మునీర్, మండల ఆర్గనైజర్ లావుడియా పూర్ణ, మండల మైనార్టీ అధ్యక్షులు ఇక్బాల్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నక్క మధు, మాజీ సర్పంచ్ కోరేం చంద్రశేఖర్, తాడూరి రజాక్, మాజీ వార్డు సభ్యులు బానోత్ శ్రీకాంత్ నాయక్, పొదిలి వెంకటాచలం, ఎర్రబడి శ్రీను, రసూల్, కొల్లు కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్లు పంచాం!అండగానిలిచాం

**వి.ఆర్.పురం,ప్రతినిధి చింతూరు, తెలంగాణ ముచ్చట్లు :** సామాజిక భద్రత పెన్షన్లు హోర్డులందరికీ పంచామని,అండగా నిలిచామని తహాశీల్దార్&ఎగ్జిక్యూటివ్ మేజిస్టేట్ సయ్యద్ మౌలానా ఫాజిల్, స్పష్టంచేశారు.గురువారం రాజుపేట,వడ్డిగూడెం,వరరాచంద్రాపురం,గ్రామాల్లో పెన్షన్లు పంచామని వివరించారు.వరద బాధితులకు25 కేజీల,బియ్యం,పంపిణి చేశామన్నారు.మండలంలోపూర్తిస్థాయిలో పెన్షన్లు పంచేందుకు పక్కా ప్రణాళికతో ముందుకెళ్లామని,అదేస్థాయిలో పెన్షన్ల పంపిణీ జరిగిందని ఆయన అన్నారు.ఏదిఏమైనా!అనుకున్న లక్ష్యం ప్రకారంపంపిణీ చేశామన్నారు.





# మేకల మల్లిబాబు యాదవ్ చేతుల మీదుగా గుర్తింపు కార్డులు అందజేత

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** కామేపల్లి మండలం కొమ్మి నేపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘంలో కొమ్మి నేపల్లి- పండితాపురం గ్రామానికి చెందిన106మంది గిరిజనులు నూతన సభ్యత్వం స్వీకరించారు. సభ్యత్వ గుర్తింపు కార్డులు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు మేకల మల్లికార్జునరావు మరియు పాలకవర్గ సభ్యులకు సన్మాన కార్యక్రమం జరిగింది. ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు భూక్యా నాగేంద్రబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ ఏజెన్సీ ఏరియాలో గిరిజనుల చట్టం ప్రకారం చేపల సొసైటీలలో కొత్తగా గిరిజనులకు మాత్రమే సభ్యత్వం వచ్చే అవకాశం ఉందని, గత 50 సంవత్సరముల నుండికేవలం చేపల వృత్తిని ఆధారంగా చేసి జీవించుకునే కులాలకు సభ్యత్వ అవకాశం లేకుండా పోయిందని వాపోయారు. సొసైటీలోని గతంలోని సభ్యులు మరియు నూతన సభ్యులు ఐకమత్యంతో కలిసి పని చేసుకోవాలని, సూచించారు. కామేపల్లి మండలంలో గిరిజనులు, గిరిజనేతరులు అన్యోన్యంగా అన్నదమ్ముల్లాగా కలిసిమెలిసి ఉన్నారని, గిరిజన చట్టం గురించి అవగాహన కల్పించి, సంఘంలో సభ్యత్వం రావటానికి కృషి చేసిన సభ్యులు భూక్యా నాగేంద్రబాబుకు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్ కు మల్లి బాబు యాదవ్ అభినందనలు తెలిపారు. ఇటీవల అనారోగ్యంతో మరణించిన సంఘం సభ్యునికి 5000 రూపాయలు వితరణగా మల్లి బాబు యాదవ్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు మేకల మల్లికార్జునరావు, ఉపాధ్యక్షులు బండి నాగేశ్వరరావు మాజీ సర్పంచ్ బానోత్ నరసింహ నాయక్, మాజీ ఉపసర్పంచ్ ధరావతలాలు, శీలం పుల్లయ్య, ధరావత లక్ష్మ, గుగులోతు కిషన్, బండి పాపయ్య, చల్ల నరసింహారావు, మామిళ్ల చిన్న నరసయ్య, అయితనబోయిన వీరభద్రం రాయల నాగ శంకర్ తురక బిక్షం బత్తుల ఉపేందర్ చల్ల మల్లయ్య డేరంగుల తిరపయ్య, మొగిలి శ్రీను, మేకల లక్ష్మీనారాయణ, మరియు సంఘం నందు ఉన్న సభ్యులందరూ పాల్గొన్నారు

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందుకున్న లబ్ధిదారులు



**కుక్కునూరు డివిజన్, తెలంగాణ ముచ్చట్లు :** వేలేరుపాడు మండల వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను సచివాలయం ఉద్యోగులు ఉదయం ఆరు గంటల నుండే జోరు వాన కురిసినా పెన్షనర్ల ఇంటి వద్దకు వెళ్ళి పెన్షన్లు పంపిణీ చేయటం జరిగింది. అందులో భాగంగా రుద్రంకోట గ్రామంలో పండుగ వాతావరణంలో పెన్షన్ల పంపిణీ జరిగింది. వృద్దులు, వితంతువులు, ఒంటరి మహిళలకు 4 వేలు, దివ్యాంగులకు 6 వేలు పెన్షన్ సొమ్మును పెన్షనర్లకు అందజేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు ఐటిడిపి ఏలూరు పార్లమెంట్ అధ్యక్షుడు శావిలి సుభాష్ చంద్రబోస్, మండల తెదేపా అధికార ప్రతినిధి అమరవరపు వెంకన్న, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి సారే బాబ్జీ, జనసెన మండల ప్రధాన కార్యదర్శి కోవ్వాల క్రాంతికుమార్, కొఠారి సత్యనారాయణ, బోల్లిన వెంకటేశ్వరరావు, ముదిగొండ రామకృష్ణ, గారపాటి మురళీకృష్ణ, రాయల లక్ష్మణ్, ఏలూరి హేమంత్, మద్దినశెట్టి వెంకన్నబాబు నాయుడు,, కోవ్వాల నరేష్, మోదుగు రాంబాబు, నలజాల రాజేష్, మద్దినశెట్టి సూర్యనారాయణ, శావిలి శివ ఎనగంటి వెంకట్రావు రాయల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు



# మందకృష్ణ మాదిగ ఆకాంక్ష నెరవేరింది

**-30 ఏళ్ల పోరాటం ఫలించింది**

**-ఎస్,సి వర్గీకరణ అంశం పై సుప్రీంకోర్టు తుది తీర్పు**

**-తలకొండపల్లిలో ఎమ్మార్పీఎస్ నాయకుల సంబరాలు**

తలకొండపల్లి, తెలంగాణ ముచ్చట్లు : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకుల సంబరాలు,షెడ్యూల్ కులాల వర్గీకరణ అంశంపై సుప్రీం కోర్ట్ తుది తీర్పు వెలువరించిన దేశ అత్యున్నత న్యాయస్థానం తీర్పుకు హర్షం వ్యక్తం చేస్తూ తలకొండపల్లి మండల కేంద్రంలోఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డా”బీఆర్ అంబెద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పులా మాలలాలు వేసి,బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించిన ఎమ్మార్పీఎస్ నాయకులు.అనంతరం ఎమ్మార్పీఎస్ వ్యవస్థపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఫొటోకు పాలభిసెకం చేసి టపాసులు పేల్చి సుప్రీంకోర్టు కు ,, కేంద్ర ప్రభుత్వనికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక తాజా మాజీ సర్పంచ్ లలిత జ్యోతయ్య,పోతుగంటి కృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధికారప్రతినిధి రాష్ట్ర నాయకులు రామచంద్రయ్య,, జిల్లా ఉపాధ్యక్షులు కిరణ్ మాదిగ, కుమార్,విజయ్ రాజు ,అశ్వ యాదయ్య, గణేష్, నారాయణ,రాజు,శేఖర్,సురేష్,యాదయ్య,శ్రీశైలం,గిరి,శేఖర్. తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్షేమాపణలు చెప్పాలి

**-నిండు అసెంబ్లీ లో సబితా రెడ్డి పట్ల మాట్లాడిన తీరు బాధాకరం**



రాజేంద్రనగర్, తెలంగాణ ముచ్చట్లు : సీనియర్ మహిళా శాసన సభ్యురాల్లపై నిండు అసెంబ్లీ లో అనుచిత వ్యాఖ్యలు చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వాఖ్యలను మణికొండ బీ.ఆర్.ఎస్ పార్టీ కార్య కర్తలు తీవ్రంగా ఖండిస్తూ, తాను చేసిన వాఖ్యలను ఉపసంహరించుకుని తెలంగాణ ఆడబిడ్డలకు క్షమాపణ చెప్పడానికి సరియైన సమయం ఇచ్చి తదనంతరం క్షమాపణ చెప్పనందువలన భారత రాష్ట్ర సమితి కార్యకర్తలు, నాయకులు దాదాపు 100 కు పైగా మణికొండ మర్రిచెట్టు కూడలిని అష్ట దిగ్బంధం చేసి నిరసన కార్యక్రమం తలపెట్టినారు, తదుపరి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆదేశానుసారం తెలంగాణా ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం ప్రయత్నం చేయగా రాయదుర్గం పోలీసు సిబ్బంది కల్పించుకోవడంతో దిష్టి బొమ్మ చిందర వందర చేయడమే కాకుండా నిరసన కార్యక్రమంలో పాల్గొన్న వారిని అరెస్టు చేయడం జరిగింది ఈ క్రమంలో మణికొండ వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగళ్ల ధనరాజ్, మహిళా అధ్యక్షురాలు రూపా రెడ్డి, కౌన్సిలర్ నవీన్ కుమార్, సీనియర్ నాయకులు అందె లక్ష్మణ్ రావు, సంగం శ్రీకాంత్, ముత్తంగి లక్ష్మయ్య, డాక్టర్ కీర్తి లతా గౌడ్, సురేఖ, రేఖా, సుమ, ఉపేంద్రనాథ్ రెడ్డి, రాజేంద్ర ప్రసాద్, భాను, మల్లపురం శ్రీనివాస్, ఉసేన్, శివ ముదిరాజ్, ఆరిఫ్, ఉదయ్, శివ, మహేష్, ఏ.రమేష్, గురుకుల నవీన్ తది తరులు పాల్గొన్నారు.

# హత్యాయత్నం కేసులో ఐదుగురు రిమాండ్ కు తరలించిన పోలీసులు

శామీర్ పేట, తెలంగాణ ముచ్చట్లు : హత్యాయత్నం కేసులో ఐదుగురు నిందితులను శామీర్ పేట పోలీసులు బుధవారం రిమాండ్ కు శామీర్ పేట పోలీసులు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 29న మూడుచింతలపల్లి మండలం అద్రాస్ పల్లి గ్రామానికి చెందిన రెండు వర్గాల వారు ఒకరిపై ఒకరు కత్తులతో దాడి చేసుకున్నారు. ఇరువర్గాల నుంచి హత్యాయత్నం కేసు కింద ఫిర్యాదులు స్వీకరించిన పోలీసులు విచారణ జరిపి, ఇరువర్గాలకు చెందిన జీడి నరసింహ, జీడి మల్లేష్, జీడి జనార్ధన్, జూపల్లి నాగరాజు, ఠాక్రే అర్జున్ లపై శామీర్ పేట పోలీసులు కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు తరలించారు.

# జులై నెల ఉత్పత్తి- కార్యక్రమాలపై కొత్తగూడెం ఏరియా జిఎం విలేకరుల సమావేశం




భద్రాద్రి కొత్తగూడెం,తెలంగాణ ముచ్చట్లు : కొత్తగూడెం ఏరియా 2024-25 ఆర్థిక సంవత్సరం జులై నెలకు కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించబడిన 9.98లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యానికి గాను 9.18లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 92% ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించడం జరిగినదని అదే విధముగా 2024-25 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుండి జులై వరకు 45.11లక్షల టన్నులకు గాను 41.76లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 93% శాతం ఉత్పత్తి లక్ష్యం సాధించామని, రోడ్డు మరియు రైల్ ద్వారా 10.91 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరిగిందని, అదే విధముగా 2024-25 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుండి జులై వరకు 48.25 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరిగిందని,ఈ నెలలో జెవిఆర్ఓసి నందు 350 ఎంఎం మరియు కిష్టారం ఓసి నందు 521 ఎం ఎం వర్షపాతం నమోదు అయినందు వలన కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించలేకపోయామని కొత్తగూడెం ఏరియా జిఎం ఎం. షాలేం రాజు విలేకరుల సమావేశంలో తెలియజేసారు. కారుణ్య నియామకాల క్రింద ఇప్పటి వరకు 582 వారసులకు కారుణ్య నియామకాల క్రింద ఉద్యోగ అవకాశాలు కల్పించటం జరిగినదని మరియు 64 మందికి ఉద్యోగం బదులు ఏక మొత్తం చెల్లించటం జరిగినదని కొత్తగూడెం ఏరియాలో 10 లక్షల వరకు ఇంటి రుణం పై వడ్డీని హెచ్ బి ఎల్ ఐ ఆర్ ఎస్ కింద దరఖాస్తు చేసుకున్న 291 మందికి గాను 230 మంది 2024-25 సంవత్సరమునకు గాను చెల్లింపు చెల్లించడం జరిగిందని మిగిలిన 61 మందికి త్వరలో చెల్లించడం జరుగుతుందని మరియు పదవి విరమణ/బోర్డు మెడికల్/మరణించిన ఉద్యోగులకు గ్రాట్యుటీ చెల్లింపులు వారి వారసులకు డిపెండెంట్ ఎంప్లాయిమెంట్ ప్రాసెస్ పెండింగ్ లో ఉన్నందున లేదా క్వార్టర్ కాళీ చేయని వారి గ్రాట్యుటీ అమౌంట్ ను పేమెంట్ చేయలేక పోయామని మిగిలిన అందరి గ్రాట్యుటీ మొత్తాలను చెల్లించామని అలాగే క్వార్టర్ కాళీ చేసిన వెంటనే మిగిలిన వారి గ్రాట్యుటీ అమౌంట్ ను పేమెంట్ చేస్తామన్నారు. అలాగే సిఎంపిఎఫ్ అమౌంట్ అందరికీ (176) చెల్లించామన్నారు. విడో పెన్షన్ 48 క్లైమ్స్ అన్ని క్లియర్ చేశామని తెలియజేయడం జరిగింది. కాంట్రాక్ట్ వర్క్ మెన్ కు ప్రమాద బీమా వర్తించే విధంగా హెచ్డిఎఫ్సి బ్యాంకుతో సింగరేణి వారు ఎం ఓ యు చేసుకోవడం ద్వారా హెచ్డిఎఫ్సి బ్యాంకులో నెలసరి జీతం ఖాతా కలిగి ఉన్న ప్రతి ఒక్క కాంట్రాక్ట్ కార్మికులకు 30 లక్షల పైచిలుకు ప్రమాద బీమా వర్తిస్తున్నందువలన ప్రతి కాంట్రాక్టు కార్మికుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిఎం ఎం. షాలెం రాజు తో ఎస్ఓ టు జిఎం జివి కోటి రెడ్డి, ఏజిఎం (సివిల్) సిహెచ్.రామకృష్ణ, ఏజిఎం (ఫైనాన్స్) కే. హాన సుమలత, డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవ రావు, డిజిఎం (ఐఈడి) ఎన్. యోహన్, ఏజెంట్ పివికే.5ఇంక్లైన్ బి. రవీందర్, ప్రాజెక్టు ఆఫీసర్ జికేఓసి శ్రీ రమేష్, ఏరియా వర్క్ షాప్ డిజిఎం (ఈ అండ్ ఎం) టి. శ్రీకాంత్, సీనియర్ పిఓ మజ్జి మురళి, సీనియర్ ఎస్టేట్ ఆఫీసర్ బి. తౌర్య, సింగరేణి సేవ సమితి కొ-ఆర్డినేటర్ సాగర్ మరియు పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంధి పాల్గొన్నారు.

# ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం: ఎంపీ రవిచంద్ర

**- ఈ అంశంపై బీఆర్ఎస్ మొదటి నుంచి కట్టుబడి ఉంది: ఎంపీ రవిచంద్ర**

**- ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు మద్దతుగా అసెంబ్లీలో తీర్మానం చేశాం: ఎంపీ రవిచంద్ర**



ఖమ్మం, తెలంగాణ ముచ్చట్లు : : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, తెలంగాణ తొలి ముఖ్య మంత్రి వర్గీకరణకు మద్దతుగా గతంలో ప్రధాని మోడీకి స్వయంగా లేఖ ఇచ్చారు: ఎంపీ రవిచంద్ర ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు అనుకూలం గా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.ఈ తీర్పుతో మాదిగలు చేసిన పోరాటం ఫలించిందన్నారు.ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు బీఆర్ఎస్ చిత్తశుద్ధితో కృషి చేసిందని ఒక ప్రకటనలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.ఈ అంశంపై మిగతా రాజకీయ పార్టీలు ఓట్ల కోసం నాటకాలు ఆడాయని,రాజకీయం చేశాయని, ఎస్సీలను మోసం చేశాయని వ్యాఖ్యానించారు. మా పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు మాత్రమే ఈ అంశాన్ని రాజకీయంగా కాకుండా సామాజిక న్యాయంలో భాగంగా చూసి సంపూర్ణ మద్దతునిచ్చారని ఎంపీ వద్దిరాజు పేర్కొన్నారు.రాష్ట్ర ఏర్పాటు జరిగిన తొలి నాళ్లలోనే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై అసెంబ్లీలో తీర్మానం చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. కేసీఆర్ సీఎం హెూదాలో స్వయంగా ఢిల్లీ వెళ్లి ప్రధాని నరేంద్ర మోడీని కలిసి రిజర్వేషన్ల వర్గీకరణకు అనుకూలంగా లేఖ ఇచ్చారని ఎంపీ రవిచంద్ర వివరించారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు సంబంధించిన అంశంలో అధికారం రాష్ట్రాలకు అప్పుడెప్పుడం సముచితంగా ఉంటుందని కేసీఆర్ గతంలో కోరడాన్ని ఎంపీ వద్దిరాజు ప్రస్తావిస్తూ.. అత్యున్నత న్యాయస్థానం కూడా ఇదే పేర్కొనడం హర్షణీయమన్నారు.అందుకు అనుగుణంగా రాష్ట్రాలకు అధికారం కల్పించటం శుభపరిణామన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వర్గీకరణ ప్రక్రియను ప్రారంభించాలని ఎంపీ రవిచంద్ర కోరారు.



# చిన్న పిల్లలు ఉన్న కుటుంబాలకు పాలు పంపిణీ

**తహాశీల్దార్ & ఎగ్జిక్యూటివ్ మేజిస్టేట్ సయ్యద్ మౌలానా ఫాజిల్**

వి.ఆర్.పురం, తెలంగాణ ముచ్చట్లు : రేఖపల్లి పునరావాస కేంద్రాల్లో చిన్న పిల్లలు ఉన్న ప్రతీ కుటుంబానికి 1 లీటర్ పాలు పంపిణి చేశామని తహాశీల్ధార్%డ%ఎగ్జిక్యూటివ్ మేజిస్టేట్ సయ్యద్ మౌలానా ఫాజిల్,తెలిపారు.గురువారం సాయంత్రం పునరావాస కేంద్రాలు పరిశీలించారు.అనంతరం చిన్న పిల్లలు ఉన్న ప్రతీ కుటుంబానికి 1 పాలు,పాకెట్స్ అందించామన్నారు. వారి వసతులు,విద్యుత్, డ్రింకింగ్ వాటర్,సక్రమంగా అందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు.రాత్రివేళ చాలా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ పాల పాకెట్స్ పంపిణీ కార్యక్రమంలో రెవిన్యూ ఆర్.ఐ, రామకృష్ణ,సిబ్బంది పాల్గొన్నారు.

# అన్నీ దానాల్లో కెల్లా అన్నదానం మిన్న :కొత్వాల



భద్రాద్రి కొత్తగూడెం,తెలంగాణ ముచ్చట్లు : అన్నీ దానాల్లో కెల్లా అన్నదానం మిన్న అని, అన్నదానం ఎంతో పవిత్రమైనదని డిసీ ఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాత పాల్వంచలో ఇటీవల కౌడి పీరీల మొహర్రం అనంతరం గురువారం అన్నదానం నిర్వహించారు. అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం కొత్వాల మాట్లాడుతూ ప్రతి ఒక్కరి తాము సంపాదించినా దానిలో కొంత దానం చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీపీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, ముస్లిం మైనారిటీ నాయకులు బాబూమియా, అజమత్ అలీ, యాకుబ్ అలీ, యాకుబ్ మియా, బాసు, బషీర్, జాకిర్, రహమత్ అలీ, యాసిన్, నజీర్ పాషా, షాహిద్, హైదర్ అలీ, నాని, రషీద్, సమీర్, చోటు, ఖాసీం అలీ, హుస్సేన్, షకీల్, సాయి, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ లో రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని ఆందోళన



శంషాబాద్ తెలంగాణ ముచ్చట్లు : అసెంబ్లీ సాక్షిగా మాజీమంత్రి ముక్యంగా మహిళా శాసన సభ్యులు సబితా ఇంద్రారెడ్డి పట్ల రేవంత్ రెడ్డి అణిచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో గల పాలు ప్రాంతాల్లో గులాబీ నేతలు మాజీ ఎంపిపి దిద్యాల జయమ్మ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కి వ్యతిరేకంగా నినాదాలు చేసారు. గులాబీనేతల ఆందోళనలను పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేసారు. నిండు సభలో మాజీ మంత్రి కంట నీరు పెట్టుకునెల ముఖ్యమంత్రి తీరు సారికదని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం తీరు ఇదేనా అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి దిష్టి భోమ్మను దగ్ధం చేసేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకొని నేతల్ని అరెస్ట్ చేసి స్టేషన్ కు తరలించారు అనంతరం సొంత పూచికత్తుపైన విడుదల చేసారు. ఈ నిరసన కార్యక్రమంలో గులాబీనేతలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273



# సుప్రీంకోర్టులో ఏబిసిడి వర్గీకరణ అంశంపై ఫైనల్ తీర్పు రావడంసంతోషం

## జాతీయ నాయకులు వనం నరసింహ మాదిగ

రాజేంద్రనగర్,తెలంగాణ ముచ్చట్లు : సుప్రీంకోర్టులో ఏబిసిడి వర్గీకరణ అంశంపై ఫైనల్ తీర్పు రావడంసంతోషం ఇచ్చిందని .జాతీయ నాయకులు వనం నరసింహ మాదిగ.వర్షం వ్యక్తం చేశారు. జరిగినది ఇట్టి విషయానికి గత 30 సంవత్సరాలు నుండి మీరు అన్ని సమయాల్లో అనేక విషయాల్లో సహకరించి ముందు నడిపించినందుకు మీకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము నేతలకు అయన కృతజ్ఞతలు తెలియచేసారు. ఈరోజు నాలుగు గంటలకు రాజేంద్రనగర్ అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఎంఆర్పిఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్ మాదిగ. జాతీయ నాయకులు వనం నరసింహ మాదిగ పోతురాజు యాదయ్య మాదిగ సీనియర్ నాయకులు,నాన్నగారి రామచందర్ మాదిగ జిల్లా నాయకులు లింగని కృష్ణ మాదిగ, సర్కిల్ నాయకులు పాల్గొన్నారు.

# నిండు గోదావరిని సైతం?







వి.ఆర్.పురం ప్రతినిధి,తెలంగాణ ముచ్చట్లు : నిండు గోదావరిని సైతం లెక్కచేయకుండా అల్లూరి సీతారామరాజు జిల్లా, వరరాచంద్రాపురం,మండలం జీడిగుప్ప పంచాయతీ సచివాలయ సిబ్బంది డిజిటల్ అసిస్టెంట్ కారం ప్రసాద్, ఏలూరు జిల్లాలోని పోలవరం నిర్వాసితులకు పెన్షన్ అందించి తన ఔన్నత్యాన్ని చాటుకున్నాడు. వివరాల్లోకి వెళితే!జీడిగుప్ప పంచాయతీ పరిధిలోని కొంతమంది నిర్వాసితులు వారికి కేటాయించిన పునరావాస కేంద్రాలకు వెళ్లారు.కానీ ఇంకా అన్నీ ఇక్కడే మ్యాపింగ్ అయి ఉ ండటంతో,జీడిగుప్ప సచివాలయం,సిబ్బంది అక్కడికి వెళ్లి వారి,వారి,పెన్షన్లు అక్కడే అందించి ఉద్యోగ ధర్మాన్ని అధికారుల ఆదేశాలను తూచా తప్పకుండా పాటించి శభాష్ అనిపించుకున్నారు. డ్యూటీ ఫస్ట్ ఏదైనా నెక్స్ట్..

# మోటార్ సైకిల్ మెకానిక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారికి ఆషాడమాస సారె సమర్పణ



భీమవరం, తెలంగాణ ముచ్చట్లు : భీమవరం మోటార్ సైకిల్ మెకానిక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భీమవరం పట్టణ ఇలవేల్పు శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారికి ఆషాడమాస సారె సమర్పించారు. వివిధ రకాల పండ్లు ,స్వీట్లు, సుమంగళి ద్రవ్యాలతో ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి సారె సమర్పించారు. ఆలయ ప్రధాన అర్చకులు మద్దిరాల మల్లికార్జున శర్మ చిన్న ప్రత్యేక పూజలు నిర్వహించి , అమ్మవారికి సారె నివేదన చేసి భక్తులకు పంపిణీ చేశారు. అసోసియేషన్ నాయకులకు వేద ఆశీర్వచనాలు అందజేశారు. అసోసియేషన్ గౌరవాధ్యక్షులు ఈమని చంద్రమౌళి, అధ్యక్షులు బందెల హనుమంతరావు, ప్రధాన కార్యదర్శి ముమ్మన విజయకుమార్, కోశాధికారి బురిడి సత్య వరప్రసాద్, పాల్గొన్నారు.

## మాదిగ అమరవీరుల సాక్షిగా మందకృష్ణ మాదిగ గారి 30 సంవత్సరాల కఠోర ఉద్యమ ఫలితంగా

# నేడు ఎస్సీ వర్గీకరణ సాధించాము



ఖమ్మం, తెలంగాణ ముచ్చట్లు : ఈరోజు ఎస్సీ వర్గీకరణ సాధించిన సందర్భంగా ఖమ్మం జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తానందు జిల్లా కమిటీ ఆధ్వ ర్యంలో..... అంబేద్కర్ గారికి పూల మాలవేసి, బాణాసంచాలు కాల్చి, కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచడం జరిగింది. ఈ సందర్భంగా %మీర్రా% జిల్లా అధ్యక్షులు..... తూరుగంటి అంజయ్య మాదిగ, %మీర్రా% రాష్ట్ర నాయకులు బచ్చలకూర వెంకటేశ్వర్లు మాదిగ %ఎన్రూా% జాతీయ మహిళా అధ్యక్షులు సామినేని భవాని చౌదరి.... వీరు మాట్లాడుతూ మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో గత 30 సంవత్సరాలుగా ఆలు పెరగని పోరాటాలు చేసాము, అనేక నిర్బంధాలు, అనేక బలిదానాలు, వేలాదిమంది జైలు జీవితాలు నడుమ ఈరోజు ఈ దేశ సుప్రీంకోర్టు ఏడుగురు సభ్యుల ధర్మాసనం ప్రధాన న్యాయమూర్తి ఎస్సీ వర్గీకరణ తీర్పును వెల్లడించారు ఎస్సీ వర్గీకరణ న్యాయబద్ధమైనది అన్ని రాష్ట్రాలు వర్గీకరణ చేయాలని లిసుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పును వెల్లడించడం జరిగింది. ఇది మాన్యశ్రీ మందకృష్ణ మాది గారి విజయమని, యావత్ మాదిగ జాతి, మాదిగ అమరవీరుల విజయమని వారి మీడియా ముందు భావోద్వేగాన్ని కనబరిచారు. ఈ కార్యక్రమంలో%మీర్రా, వీ౯రూా, ఎన్రూా%, జిల్లా, రాష్ట్ర, జాతీయ, నగర, మండల నాయకులు కార్యకర్తలు కొలిగిపోగు వెంకటేశ్వరరావు, సింగరేణి ఎక్స్ సర్పంచ్ ఆదర్ల స్రవంతి, గాజుల నరసింహారావు, తూ రుగంటి రాము, బాకీ శ్రీను, మంద గోపాలరావు,దుడ్డేల సైదులు, కంచర్ల మోహన్, ఆదరణ ఉపేందర్, గుడ్ల మంగమ్మ, కనకం జనార్ధన్, సూర్య పల్లి నాగేశ్వరరావు, గుంజులూరి వెంకటేశ్వర్లు, షేక్ పాషా, గుర్రం, వీరన్న, పెనుగూరి నాగేశ్వరరావు, ప్రభాకర్ రావు, జాంబవ వారసుల గ్రూపు అధినేత మరికంటి కన్నారావు, ప్రముఖ జర్నలిస్ట్ ఆర్ఎంపుల అంబేద్కర్, గాజుల కృష్ణారావు, గాజుల ముత్తయ్య, చిప్పలపల్లి వీరస్వామి, కర్రీ చిన్ని శ్రీను, ఉపేందర్, నాగరాజు, తదితర వందలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండలాన్ని యూనిట్ గా తీసుకొని గోదావరి నష్టపరిహారం ఇవ్వాలి

## ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన ప్రజాపందా




కుక్కునూరు, తెలంగాణ ముచ్చట్లు : సిపిఐ ఎంఎల్ మాస్ లైన్..ప్రజా పంథా కుక్కునూరు మండల కమిటీ ఆధ్వర్యంలో, మండలాన్ని యూనిట్గా తీసుకొని గోదావరి వరద బాధితుల కు, ముంపు లో సంభదం లేకుండా నిర్వాసితులందరికీ బియ్యం, కూరగాయలు, నిత్యాసర వస్తువులు, ప్రతి కుటుంబానికి మూడు వేల రూపాయలు ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది, గురువారం నాడు ప్రజా పంథా స్థానిక కుక్కునూరు కార్యాలయం నుండి నిర్వాసితుల తో బయలు దేరి రామ సింగారం ... అశ్వారావు పేట క్రాస్ రోడ్డు నుండి జి సి సి కార్యాలయం వరకు ప్రదర్శనగా వెళ్లి , అనంతరం తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, తహసీల్దార్ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగాజరిగిన సభ కు, కే కల్ల య్య అధ్యక్షత వహించగ, సిపిఐఎంఎల్ . ప్రజా పంథా జంగారెడ్డిగూడెండివిజన్ కమిటీ కార్యదర్శి ఎస్కే గౌస్ మాట్లాడుతూ, 2022సం ..ఆ తర్వాత వచ్చిన గోదావరి వరదల్లో ముంపు తో సంబంధంలేకుండా నిర్వాసితుల కు అందరికీ కుటుంబానికి ?2,000./రూ లు..నిత్యావసర వస్తువులు, గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చినదని ఎస్కే గౌస్ తెలియజేశారు , ప్రస్తుతం 2024జూలై లో వచ్చిన గోదావరి వరదలకు గ్రామాల నుండి ఖాళీ చేసిన పునరావస కేంద్రాలకు వెళ్లి నివాసం ఉంటున్న వరద బాధితులకు నిత్యావసర వస్తువులు, కూరగాయలు, బియ్యం, 3 వేలు రూపాయలు ఇచ్చారని, మిగతా ప్రజలందరికీ , నిర్వాసితులందరికీ కూరగాయలు, నిత్యవసర వస్తువులు, బియ్యం ఇవ్వలేదని, గత పది రోజుల నుండి వచ్చి న భారీ వర్షాలతో గోదారి వరద మండలంలో అన్ని గ్రామాలను ముంచెత్తిందని, కూలి పనులు, వ్యవసాయ పనులు సా గ క పేద ప్రజలు ఆకలితో అలమటిస్తున్నారని ,వీరందరికీ ముంపుతో సంబంధం లేకుండా కూరగాయలు, నిత్యవసర వస్తువులు బియ్యం, మూడు వేల రూపాయలు ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వాన్ని సి.పి.ఐ.ఎం.ఎల్ ప్రజా పంథా డిమాండ్ చేస్తుంది అయినా పేర్కొన్నారు.. ఈ సమస్యను యుద్ధ ప్రాతిపదికగా జిల్లా కలెక్టర్ , పోలవరం ఎమ్మెల్యే పరిపరిష్కరించాలని ప్రజాపంథా కోరుతుందని,. ప్రతి యేటా గోదావరి వరదల సమయంలో అధికారులు ముంపు గ్రామాల నుండి నిర్వాసితులను ఖాళీ చేసి పునరావస కేంద్రాలకు ఆనవాయిథి గా తరలిస్తున్నారు. 2017 నుండి ఇదే తంతు కొనసాగుతుంది. నిర్వాసితులు పడుతున్న అనేక కష్ట నష్టా ల నుండి బయటపడవేసి, అన్ని రకా లుగా నష్టపరిహారం నిర్వాసితులందరికీ ఆర్ అండ్ ప్యాకేజీ మండలాన్ని యూనిట్గా తీసుకొని ఇవ్వాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నా అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ మండల నాయకులు కే కల్ల య్య,యం మల్లేష్, పి వో డబ్ల్యూ నాయకురాలు ఎస్కే మున్ని, ఎం లక్ష్మయ్య, పి వీరబాబు, ఎం లక్ష్మయ్య, కే నాగేశ్వరరావు, కే జోగయ్య ,ఎస్ ముత్యాలు ,ఎం కుమారస్వామి, ఎం ప్రశాంతు, కె వెంకయ్య, కే ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.



# ముగ్గురు గంజాయి ముఠా అరెస్టు

## - గంజాయి, టాబ్లెట్లు, రసాయనం బాటిళ్లు స్వాధీనం

కాకినాడ, తెలంగాణ ముచ్చట్లు : కాకినాడ నగరంలో గంజాయిని సరఫరా చేస్తున్న ముగ్గురు ముఠా సభ్యులను కాకినాడ వన్ టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. వీరి వద్ద నుండి ఆరున్నర కేజీల గంజాయి, 48 గంజాయి రసాయన బాటిళ్లు, 150 స్ట్రిప్పులున్న 4500 టాబ్లెట్లను స్వాధీనం చేసుకున్నారు. వీరిపై కేసు నమోదు చేసి నిందితులను కోర్టులో రిమాండ్కు పంపించినట్లు కాకినాడ డీఎస్పీ డాక్టర్ కే హనుమంతరావు తెలిపారు. ఈ గంజాయి ముఠాకు సంబంధించిన వివరాలను కాకినాడ డీఎస్పీ కే హనుమంతరావు తన కార్యాలయంలో విలేకరులతో సమావేశంలో వివరించారు. ఈ సందర్భంగా డిఎస్పీ హనుమంత రావు మాట్లాడుతూ కాకినాడ జగన్నాధపురం మామిడిపల్లి వారి వీధికి చెందిన షేక్ ఇస్మాయిల్, షేక్ మౌలాలి, అల్లూరి సీతారామరాజు జిల్లా జి మాడుగుల మండలం గొప్పలపాలెం గ్రామానికి చెందిన జగ్గందొర కొండబాబులు బీహార్ రాష్ట్రానికి చెందిన ఒక వ్యక్తి నుండి గంజాయి కొనుగోలు చేసి కాకినాడ నగరంలో ఉ న్న యువతకు అలవాటు చేసి వాటిని అధిక మొత్తంలో విక్రయించి డబ్బులు సంపాదిస్తున్నారన్నారు. కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ బాధ్యతలు చేపట్టి నుండి గంజాయికి అడ్డుకట్ట వేయాలనే లక్ష్యంతో బృందాలను ఏర్పాటు చేశారన్నారు. అప్పటినుంచి గంజాయి అమ్మకం, కొనుగోలు దారులపై నిఘా పెట్టడంతో కాకినాడ వన్ టౌన్ పరిధిలో కమర్షియల్ రోడ్డులో ఉన్న బిఎస్ఎన్ఎల్ కార్యాలయం వద్ద గంజాయి విక్రయదారులు ఉన్నారని తమకు సమాచారం వచ్చిందని అక్కడ షేక్ ఇస్మాయిల్, షేక్ మౌలాలి, జగ్గందొర కొండబాబులను అరెస్టు చేసామని డిఎస్పీ చెప్పారు. ఇంకా ఈ కేసుకు సంబంధించి మత్తు పదార్థాలు ఇచ్చిన బీహార్ రాష్ట్రాన్ని వ్యక్తిని అరెస్ట్ చేయాల్సి ఉందని డీఎస్పీ చెప్పారు. ముద్దాయిలను పట్టుకోవడంలో ప్రత్యేక కృషిచేసిన వన్టౌన్ సీఐ వి సురేష్ బాబు, క్రైమ్ సీఐ చిట్టిబాబులను డీఎస్పీ అభినందించారు. తాను కాకినాడ డీఎస్పీగా సుమారు ఆరు నెలల పాటు పదవీ బాధ్యతలు విజయవంతంగా చేపట్టానని ఈ సందర్భంగా బదిలీపై వెళ్లడం ఆనందం కలిగించిందని హనుమంతరావు చెప్పారు.

# భవన కార్మికులకు సంక్షేమం కృషి చేస్తాం




తాడేపల్లిగూడెం, తెలంగాణ ముచ్చట్లు : తాడేపల్లిగూడెం ఏరియా భవన నిర్మాణ కార్మికుల సమావేశం, స్థానిక ప్రాంతీయ తాపీ, వడ్రంగి, సెంట్రింగ్, రాడ్ బెండింగ్ వర్కర్స్ యూనియన్, భవనము సిపాయిపేట, నందు జరిగినది. ఈ సమావేశమునకు యూనియన్ అధ్యక్షులు దువ్వా శ్రీనివాస్ అధ్యక్షత వహించినారు. బంటా కూలీలు కాంక్రీట్ బంట కార్మికులు మట్టి మోసే కార్మికులు ఇతర నిర్మాణ రంగ కార్మికులతో ప్రత్యేక సమావేశం జరిగినది, ఈ సమావేశంలో అధ్యక్షులు దువ్వ శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మికులకు సంబంధించి సంక్షే7మ పథకాలు సంక్షేమ బోర్డులో నమోదు మరియు గుర్తింపు కార్డులు పొందాలని కోరారు. ఏఐటీయూసీ ప. గో . జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి పోలిరాతి ఆదినారాయణ మాట్లాడుతూ, కార్మికులకు సంబంధించి ప్రసూతి ఆర్థిక సహాయ పథకము 30 వేల రూపాయలు, వివాహ కానుక పథకము 30 వేల రూపాయలు, ప్రమాద మరణ పరిహార బీమా 5 లక్షలు, సహజ మరణ బీమా, పని వద్ద గాయపడిన వారికి లభించు పరిహారము, మరణించిన కార్మికులకు మట్టి ఖర్చులు వంటి పలు సంక్షేమ పథకాలు వాటి లబ్ధి ఎలా పొందాలి అనే విషయాలపై వారికి వివరించి, కార్మికులందరూ సిపాయిపేటలో భవన నిర్మాణ కార్మిక సంఘం భవనమునందు గుర్తింపు కార్డులు పొందుటకు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పడాల శ్రీనివాస్, కోశాధికారి కోడే సాయి బాలాజీ మాట్లాడుతూ పని సమయంలో వారికి కలుగుతున్న పలు సమస్యలపై వివరాలు తెలుసుకొని వారికి పలు సూచనలు చేశారు, కాంక్రీట్, బంట, లిఫ్ట్ కార్మికులందరికీ యూనియన్ అండగా ఉంటుందని తెలియజేశారు ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి అత్తిలి బాబి, గౌరవ సలహాదారులు అంకం భాస్కరరావు, జిల్లా నాయకులు మెండెం జేమ్స్ మాట్లాడారు, ఈ సమావేశంలో తక్కెళ్ళ శ్రీనివాస్, పాల్గొన్నారు.

# సినిమా న్యూస్



# నా పెళ్లిపై నీకెందుకు అంత తొందర?



‘రాజాసాబ్’తో టాలీవుడ్ కి పరిచయమవుతోంది మలయాళం బ్యూటీ మాళవిక మాహనన్. అమ్మడు తొలి సినిమానే ఏకంగా డార్లింగ్ ప్రభాస్ సరసన నటించే ఛాన్స్ అందుకుంది. ఈ విషయంలో అమ్మడు ఎంతో లక్కీ. డార్లింగ్ సరసన నటించాలని ఎంతో మంది స్టార్లు హీరోయిన్లు ఆశపడుతున్నారు. కానీ వాళ్లెవ్వరికీ రాని అవకాశం దర్శకుడు మారుతి మాళవికకు కల్పించడంతో సాధ్యమైంది. అయితే అంతకు ముందే ప్రయోగాత్మక చిత్రం ‘తంగలాన్’ తో తెలుగు ప్రేక్షకుల్ని పలకరించనుంది. విక్రమ్ హీరోగా నటించిన సినిమా అనువాద రూపంలో ఇక్కడా రిలీజ్ అవుతుంది. ఈ సినిమాపై భారీ అంచనాలున్న సంగతి తెలిసిందే. విజయం సాధిస్తే అమ్మడి రేంజ్ ఒక్కసారిగా మారిపోవడం ఖాయం. ‘రాజాసాబ్’ కి ముందే పాన్ ఇండియానే షేక్ చేస్తుంది. మరి ఇదంతా ముందే ఊహించాడో? ఏమోగానీ ఓ నెటిజనుడు మాళవికను నేరుగా పెళ్లి ఎప్పుడు చేసుకుంటున్నావ్? అని అడిగేసాడు. అమ్మడు ఆన్లైన్ వేదికగా నెటి జనులతో ముచ్చటిస్తోన్న సందర్భంలో ఈ టాపిక్ తెరపైకి వచ్చింది. అన్నింటికి ఎంతో ఓపికగా సమాధానం చెప్పిన అమ్మడు పెళ్లి గురించి అడిగేసరికి కాస్త ఫీలైనట్లే కనిపించింది. మరి అతడు అడిగిన విధానం నచ్చలేదా? పెళ్లి అంటేనే కోపం తన్ను కొచ్చేసిందా? అన్నది తెలియదు సుమీ. ఇక మాళవిక కెరీర్ ప్రారంభించి పదేళ్లు అవుతుంది. ఇంత వరకూ మలయళం, కన్నడ భాషల్లోనే సినిమాలు చేసింది. తమిళ్ లోకూడా ఓ రెండు సినిమాలు చేసింది. ఆగస్టు 15 ‘థంగలాన్తో’ తెలుగు ప్రేక్షకుల్ని పలకరిస్తుంది. అలాగే హిందీలో కూడా ఇదే ఏడాది ఎంట్రీ ఇస్తోంది. ప్రస్తుతం ఆమె నటిస్తోన్న ‘యుధ్ర’ ఆన్ సెట్స్ లో ఉంది.

# డార్లింగ్ నభా.. పువ్వు లాంటి డ్రెస్సులో ఇలా..




తెలుగు చిత్ర పరిశ్రమలో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును సాధించుకున్న నభా నటేష్, ‘ఇస్మార్ట్ శంకర్’ సినిమా ద్వారా ప్రేక్షకులకు బాగా దగ్గరైంది. రామ్ పోతినేని, పూరీ జగన్నాథ్ కాంబినేషన్లో వచ్చిన ఈ సినిమా ఆమెకు లైమ్లైట్ తీసుకొచ్చింది. ‘డిస్కో రాజా’, ‘సోలో బ్రతుకే సో బెటర్’, ‘అల్లుడు అదుర్స్’ వంటి సినిమాల్లోనూ తన ప్రతిభను నిరూపించుకుంది. కానీ, అనుకోకుండా జరిగిన ప్రమాదం ఆమె కెరీర్లో బ్రేక్ తీసుకుంది. సీరియస్ గాయాల వల్ల రెండు సంవత్సరాల పాటు సినిమాలకు దూరంగా ఉండాల్సి వచ్చింది. ఆపరేషన్ కూడా చేయించుకున్న నభా, ఇప్పుడు గాయాల నుంచి పూర్తిగా కోలుకుని మళ్లీ తెరపైకి రావడానికి సిద్దమవుతోంది. ప్రస్తుతం నభా నటేష్ రెండు సినిమాల్లో నటిస్తోంది. ఈమధ్య ‘డార్లింగ్’ అనే సినిమాలో ప్రియదర్శి సరసన నటించింది. ఈ సినిమాలో స్ప్లిట్ పర్సనాలిటీ డిజార్డర్ సమస్యతో బాధపడుతున్న యువతిగా నభా కనిపించింది. ఈ పాత్ర కోసం ప్రత్యేకంగా వర్క్షాప్లకు హాజరై ట్రైనింగ్ తీసుకుంది. ఆ సినిమాలో అమ్మడి నటనకు మంచి గుర్తింపు కూడా దక్కింది. సినిమా ఫలితం ఎలా ఉన్నా కూడా ఆమె చేసిన పాత్రకు ఆడియెన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మీడియాతో ఇంటరాక్ట్ అయిన నభా, తన గ్లామరస్ లుక్స్తో అందరినీ ఆకట్టుకుంది. పువ్వు ఆకారంలో ఉన్న పొట్టి డ్రెస్లో సింపుల్ మేకప్తో వచ్చిన నభా, ఫ్యాన్స్ని కట్టిపడేసింది. ఈ పిక్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. నభా నటేష్ ఎవరూ రీచుకోలేని అందంగా ఉన్నారని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. నభా నటేష్ నిఖిల్ సరసన ‘స్వయంభూ’ మూవీలో కూడా నటిస్తోంది. పీరియాడిక్ జోనర్లో రూపొందుతున్న ఈ చిత్రంలో ప్రిన్సెస్ పాత్రలో కనిపించనుంది. నభా రీఎంట్రీలో ఈ రెండు సినిమాల ద్వారా ఎలా మెప్పిస్తుందో చూడాలి.

# సీరత్ కపూర్.. సింపుల్ లుక్ లోనే యమ ఘాటుగా..



టాలీవుడ్లో ‘రన్ రాజా రన్’ సినిమాతో అరం గేట్రం చేసిన సీరత్ కపూర్, మొదటి సినిమా నుంచి మంచి గుర్తింపు తెచ్చు కుంది. ఆ తర్వాత పలు చిత్రాల్లో నటించినా, ‘భామా కలాపం’ చిత్రం ఆమెకు ప్రత్యేక గుర్తింపును తెచ్చింది. కానీ, ఈ సినిమా ఓటీటీలో విడుదల కావడం వల్ల అందరి దృష్టిలో పడలేదు. ప్రస్తుతం సీరత్ కెరీర్ పరంగా కొత్త అవకాశాల కోసం కృషి చేస్తోంది. అయితే, ఇప్పటి వరకు పెద్దగా అవకాశాలు దక్కలేదు. బాలీవుడ్లో కూడా అదృష్టాన్ని పరీక్షిం చిన సీరత్, అటువైపు రెండు సినిమాల్లో నటించి నా, పెద్దగా గుర్తింపు రాలేదు. ఈ నేపథ్యంలో, ఆమె కొత్త ప్రాజెక్టుల కోసం ఎదురుచూస్తున్నా, ఇండస్ట్రీలో కొత్త హీరోయిన్ల నుంచి సీరియస్ పోటీని ఎదుర్కోవడంలో కొంత ఇబ్బంది పడుతుంది. అయితే, సినిమాల్లో బిజీగా లేకపోయినా, సీరత్ సోషల్ మీడియాలో మాత్రం యమా యాక్టివ్గా ఉంటోంది. తరచుగా తన ఫోటోలను షేర్ చేస్తూ, ఫ్యాన్స్తో ఎక్కడికప్పుడు కనెక్ట్ అవుతోంది. సీరత్ షేర్ చేసిన ప్రతి ఫోటో యువతలో చర్చకు దారితీస్తోంది. ఇటీవలే అమ్మడు ఎల్లో డ్రెస్ ల్ దిగిన ఒక ఫొటో షేర్ చేసి అభిమానులను మంత్ర ముగ్దులను చేసింది. ఆమె అందచందాలు, గ్లామర్ లుక్స్ అభిమానులను ఆకర్షిసస్తూ, సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# నా మొగుడిని కలవాలి లావణ్య హడావిడి



రాజ్ తరుణ్, లావణ్య వివాదం టాలీవుడ్ లో ఎంత చర్చనీయాం శంగా మారిందో అందరికి తెలిసిందే. లావణ్య మీడియా ముందుకొచ్చి రాజ్ తరుణ్ పైన చాలా ఆరోపణలు చేసింది. అలాగే అతనిపై పోలీసులకి ఫిర్యాదు చేసింది. నార్సింగ్ పోలీసులు కేసు నమోదు చేశారు. రాజ్ తరుణ్ కి నోటీసులు కూడా ఇచ్చారు. ఈ వ్యవహారం ఇలా సాగుతూనే ఉంది. చట్టపరంగా రాజ్ తరుణ్ తో న్యాయపోరాటానికి లావణ్య సిద్ధమైంది. చట్టపరిధిలో ఈ వ్యవహారం నడుస్తూ ఉండగానే లావణ్య మరల బయటకి వచ్చింది. తాజాగా ప్రసాద్ ల్యాబ్స్ లో తిరగబడర సామి మూవీ ప్రీరిలీజ్ ఈవెంట్ జరిగింది. ఈ ఈవెంట్ దగ్గరకి లావణ్య వచ్చి కాస్తా గందరగోళం సృష్టించే ప్రయత్నం చేసింది రాజ్ తరుణ్ ను కలవాలంటూ వచ్చిన లావణ్య.. తిరగబడర సామి మూవీ ప్రెస్ మీట్ లోకి వెళ్ళడానికి ప్రయత్నం చేసింది. ఈ సందర్భంగా పోలీసులు ఆమెని అడ్డుకున్నారు. నా రాజ్ తో మాట్లాడనివ్వండి. నా భర్తని నేను కలవాలనుకుంటే మీరెందుకు అడ్డుకుంటున్నారు. నా భర్తతో మాల్వీ ఎందుకు తిరుగుతుంది. ఇద్దరు కలిసి ఎందుకు ఉంటున్నారనేది నాకు సమాధానం చెప్పాలంటూ లావణ్య ప్రశ్నించింది. రాజ్ తరుణ్ ని కలిసి అన్ని విషయాలు అడుగుతానంటూ లావణ్య హడావిడి చేసింది. ఎలాంటి తప్పు చేయలేదని చెప్పే వాడు ఎందుకు తప్పించుకొని తిరుగుతున్నాడు. నోటీసులకి ఎందుకు సమాధానం చెప్పడం లేదు అంటూ లావణ్య మాట్లాడింది. చట్టప్రకారం నేను న్యాయ పోరాటం చేస్తాను. రాజ్ తరుణ్ నాకు కావాలి. అతని కోసం ఎంతవరకైనా ఫైట్ చేస్తానంటూ లావణ్య ప్రసాద్ ల్యాబ్స్ ముందు మీడియాతో మాట్లాడింది. అయితే లావణ్య గందరగోళం సృష్టించడంతో పోలీసులు ఆమెని అడ్డుకున్నారు. ఇక తాజాగా రాజ్ తరుణ్ ఇంటికి వెళ్లిన లావణ్య అతనితో మాట్లాడాలని ప్రయత్నం చేసింది. అయితే రాజ్ తరుణ్ ఇంటి లోపల ఉన్న డోర్స్ ఓపెన్ చేయలేదు. చాలా సేపు అపార్ట్మెంట్ దగ్గర ఆమె వెయిట్ చేసింది. నా డాగ్స్ ని చూడటానికి వచ్చానని, అనుమతించాలని డిమాండ్ చేసింది. లావణ్యతో వివాదంపై రాజ్ తరుణ్ తిరగబడర సామి ప్రెస్ మీట్ లో మీడియా ప్రతినిధులకి క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు. నా దగ్గర అన్ని సాక్ష్యాలు ఉన్నాయని, వాటితో చట్టపరంగా ఫైట్ చేస్తానని తెలిపారు. ప్రతిసారి మీడియా ముందుకొచ్చి ఆమెపై ఆరోపణలు చేయాలని అనుకోవడం లేదంటూ రాజ్ తరుణ్ తెలిపారు.

**Publisher, Printer, Owner Bollepaka Rajesh,** H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State. Printed at Amulya publications & printers and graphics. Place of Publication H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State, Pin code : 506151. **Editor : Bollepaka Rajesh. 9493669669**
**TELTEL12273** Website : www.telanganamuchatlu.in “Mail I'd: telanganamuchatlu.in@gmail.com